# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | సోమవారం, 05 - ఆగస్టు - 2024 | సంపుటి : 16 | సంచిక : 11 | పేజీలు 06 | వెల : 6/-


## ఆరేండ్ల నుంచి ఆరు కి.మీ కట్టలే..!

**ఎలివేటెడ్ కారిడార్ ఫ్లైఓవర్ పనుల జాప్యంపై మంత్రి కోమటిరెడ్డి ఆగ్రహం**

**కేటీఆర్ ఇంగ్లీషులో మాట్లాడటమే కానీ అభివృద్ధి చేయలే..**

**వచ్చే ఎన్నికల నాటికి రాష్ట్రంలో 175 అసెంబ్లీ స్థానాలు**

**అందులో 135 మేమే గెలుస్తాం**

**ముఖ్యమంత్రి మళ్ళీ రేవంత్ రెడ్డే..**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఆరేండ్ల నుంచి ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనుల్లో తీవ్రమైన జాప్యం జరుగుతుందని, వరంగల్, నల్లగొండ జిల్లాలకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. గత పాలకుల అలసత్వం కారణంగానే ఎలివేటెడ్ కారిడార్ పనులు పూర్తి కాలేదని తెలిపారు. ఆదివారం మేడ్చల్ జిల్లాలోని ఉప్పల్ నుంచి నారపల్లి వరకు నిర్మిస్తున్న ఎలివేటెడ్ కారిడార్ ఫ్లై ఓవర్ పనులను



స్థానిక ఎంపీ ఈటల రాజేందర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్నీ తానై నడిపిన మాజీ మంత్రి కేటీఆర్ ఇంగ్లీషులో మాట్లాడటం, సెల్ఫీలు తీసుకోవడం తప్ప.. ఏనాడూ హైదరాబాద్ అభివృద్ధిపై దృష్టి సాధించలేదని విమర్శించారు.

మిగతా 5లో..

## 2029లోనూ మాదే అధికారం : అమిత్ షా

న్యూఢిల్లీ :

ఇప్పుడే కాదు 2029లో కూడా కేంద్రంలో అధికారం ఎన్‌డిఏదే అని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. ప్రతి పక్షాలు ఈ విషయాన్ని రాసిపెట్టుకోవాలని, 2029లో కేంద్రంలో ఉండేది బిజెపి సారధ్యపు కూటమి ప్రభుత్వమే అన్నారు. స్థానికంగా మణిమజ్రా నిరంతర నీటి సరఫరా పథకానికి ఆదివారం ఆయన ప్రారంభోత్సవం జరిపారు. ఆ తరువాత విలేకరులతో మాట్లాడారు. కేంద్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వ బలం లేదని, ఎప్పుడైనా కేంద్రంలోనిసర్కారు కూలుతుందని ఇండియా కూటమి నేతలు చెప్పడాన్ని అమిత్ షా తిప్పికొట్టారు. ఈ పర్యాయం తుదివరకూ ఉండటమే కాకుండా , తరువాతి ఎన్నికల్లో కూడా తమదే గెలుపు అని అమిత్ షా స్పష్టం చేశారు. విపక్షాలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుకోవచ్చు. అయితే దీనిని తాము పట్టించుకునేది లేదని, కేంద్రంలో తిరిగి నెలకొనేది



తమ ప్రభుత్వమే , ప్రధానిగా తిరిగి వచ్చేది మోడీనే అని కేంద్రంలో నెంబరు టూగా చలామణిలో ఉన్న అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలకు ఈసారి కొద్దిగా ఎక్కువ సీట్లు రాగానే తమకు తాము ఎన్నికల్లో గెలిచామనే భ్రమలో పడ్డారని షా తెలిపారు. మొత్తం ఇండియా కూటమికి దక్కిన సీట్ల కన్నా బిజెపికి ఎక్కువ స్థానాలు వచ్చాయని , దేశంలో అనిశ్చితతను సృష్టించే యత్నాల్లో భాగంగానే ప్రతిపక్షాలు ఈ విధంగా తప్పుడు మాటలకు దిగుతారని విమర్శించారు.

## గ్రూప్1పోస్టులపై సర్వత్రా చర్చ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో వెలువడనున్న రెండో గ్రూప్1 నోటిఫికేషన్‌పై గురించి అభ్యర్థులు ఆసక్తి కనబరుస్తున్నారు. ఎన్ని పోస్టుల తో కొత్త గ్రూప్ 1 నోటిఫికేషన్ రాబోతుంది అన్నదానిపై చర్చోపచర్చలు చేస్తున్నారు. ఏ నలుగురు ఆశావాహులు ఒక్కచోట చేరినప్పటికీ దానిపైనే మాట్లాడు కుంటున్నారు. ఈ ఏడాది అక్టోబర్‌లోనే మరోసారి గ్రూప్-1 నోటిఫికేషన్ ఇచ్చి 2025 ఫి బ్రవరిలో ప్రిలిమ్స్ నిర్వహిస్తామని ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌లో తెలిపింది. గ్రూప్- 1 మెయిన్స్ ను 2025 జులైలో నిర్వహిస్తామని పేర్కొంది. వ చ్చే ఏడాది మేలో మరోసారి గ్రూప్ -2 నోటిఫికేష న్ విడుదల చేసి, అక్టోబర్‌లో పరీక్షలు నిర్వహిస్తామని వివరించారు. వచ్చే ఏడాది జులైలో గ్రూప్- 3 నోటిఫికేషన్ ఇచ్చి, నవంబర్‌లో పరీక్షలు నిర్వహిస్తామని ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌లో తెలిపిం ది. అసెంబ్లీ డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క జాబ్ క్యాలెండర్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే మిగతా నోటిఫికేషన్ల కంటే గ్రూప్ 1 గురించే అభ్యర్థులు ఆసక్తి ఎదురుచూస్తున్నారు. గ త ప్రభుత్వం 2022లో 503 గ్రూప్ 1 పోస్టుల కు నోటిఫికేషన్ ఇచ్చి రెండుసార్లు ప్రిలిమ్స్ పరీక్ష లు నిర్వహించింది. ఒకసారి పేపర్ లీక్ అవడం కారణంగా, మరొకసారి నిర్వహణ లోపం కారణంగా రెండుసార్లు నిర్వహించిన ప్రిలిమ్స్ పరీక్షలు రద్దయింది. ప్రస్తుత ప్రభుత్వం గత నోటిఫికేషన్‌లోని 503 పోస్టులకు మరో 60 పోస్టులను కలిపి కొత్తగా 563 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చింది. గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్ష జూన్ 9వ తేదీన ఆఫ్‌లైన్ విధానంలో 31 జిల్లాల్లో 897 పరీక్షా కేంద్రాలలో నిర్వహించిన సంగతి తెలిసిందే. గ్రూప్ 1కు మొత్తం 4,03,667 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 3,02,172 మంది ప్రిలిమ్స్ పరీక్షకు హాజరయ్యారు. విజయవంతంగా గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించి ఇటీవల ఫలితాలు కూడా విడుదల చేసింది. గ్రూప్-1 మెయిన్స్‌కు 31,382 మంది అభ్యర్థులు అర్హత సాధించినట్లు టిజిపిఎస్‌సి వెల్లడించింది. 563 గ్రూప్ 1 పోస్టులకు అనుగుణంగా మల్టీజోన్ల వారీగా కమిషన్ మెయిన్స్‌కు అభ్యర్థులను ఎంపిక చేసింది. అక్టోబర్ 21వ తేదీ నుంచి 27 వరకు మెయిన్స్ పరీక్షలను నిర్వహించనున్నట్లు ఇప్పటికే షెడ్యూల్ విడుదల చేసింది.

### తెలంగాణ ఏర్పడిన తర్వాత రెండో నోటిఫికేషన్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2022 వరకు గ్రూప్1 నోటిఫికేషన్ వెలువడలేదు. గత ప్రభుత్వం మొదటిసారిగా 503 గ్రూప్ 1 పోస్టులతో తొలి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2011లో వెలువడిన గ్రూప్1 ప్రిలిమ్స్ ఉత్తీర్ణులైన వారికి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మెయిన్స్, ఇంటర్వ్యూలు నిర్వహించి 128 నియామకాలు పూర్తి చేసింది. 2018లో120కి పైగా పోస్టులతో తొలి గ్రూప్ -1 నోటిఫికేషన్ వెలువరించేందుకు టిఎస్‌పిఎస్‌సి కసరత్తు పూర్తిచేసినా నూతన రాష్ట్రపతి ఉత్తర్వుల నేపథ్యంలో ప్రకటన విడుదల కాలేదు. అనంతరం 2022లో గ్రూప్ 1 నోటిఫికేషన్ వెలువడగా, రెండు సార్లు ప్రిలిమ్స్ పరీక్ష రద్దయి 2024లో విజయవంతంగా ప్రిలిమ్స్ పూర్తయింది. అయితే రెండు సార్లు ప్రిలిమ్స్ పరీక్ష రద్దు కావడంతో కొంతమంది విద్యార్థులు నిరాశ చెంది అంత సీరియస్‌గా మూడోసారి ప్రిపేర్ కాలేదని తెలిసింది. అయితే ప్రభుత్వం మళ్లీ ఈ ఏడాది అక్టోబర్‌లో గ్రూప్ 1 నోటిఫికేషన్ ఇస్తామని ప్రకటించడంతో అభ్యర్థుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. గతంలో వివిధ కారణాలతో పరీక్షకు హాజరుకాలేకపోయిన వారు, హాజరైనా పరీక్ష బాగా రాయలేక మెయిన్స్ ఉత్తీర్ణత సాధించలేకపోయిన వారితో పాటు కొత్త అభ్యర్థులు సైతం గ్రూప్ 1 లక్ష్యంగా ప్రిపరేషన్ ప్రారంభించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం అక్టోబర్‌లో గ్రూప్ 1 నోటిఫికేషన్ విడుదల చేస్తే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన

మిగతా 5లో..

## షాద్‌నగర్‌లో దళిత మహిళపై పోలీసుల దాడి

**దొంగతనం చేసిందనే నెపంతో కొట్టిన ఇన్‌స్పెక్టర్**

**ఘటనపై విచారణకు సీఎం రేవంత్ ఆదేశం**

**ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌కు ఇన్‌స్పెక్టర్ అటాచ్**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బంగారం, నగదు అపహరించిందనే నెపంతో పోలీసులు ఓ దళిత మహిళను విచక్షణా రహితంగా కొట్టారు. దెబ్బలకు తాళలేక ఆమె స్పృహ కోల్పోవడంతో.. ఫిర్యాదుదారు కారులో ఇంటికి పంపించారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. షాద్‌నగర్‌లోని అంబేద్కర్ కాలనీలో ఉంటున్న నాగేందర్.. తన ఇంట్లో 26 తులాల బంగారం, రూ. 2లక్షల నగదు చోరీకి గురైందని జూలై 24న షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. తమ ఇంటి సమీపంలో ఉండే సునీత, భీమయ్య దంపతులపై అనుమానం ఉందని చెప్పాడు. దీంతో డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రామిరెడ్డి అదే రోజున సునీత, భీమయ్య దంపతులతో పాటు వారి 13 ఏళ్ల కుమారుడిని పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి విచారించారు. అనంతరం భీమయ్యను పంపించారు. ఆ తర్వాత నేరం ఒప్పుకోవాలని ఇన్‌స్పెక్టర్ తనను విచక్షణా రహితంగా కొట్టారని సునీత ఆరోపించింది. మగ పోలీసులు తనపై ఎక్కడపడితే దాడి చేశారని, తన కుమారుడిని లాఠీతో కొట్టారని తెలిపింది. తాను స్పృహ కోల్పోవడంతో నాగేందర్ కారులో తనను ఇంటికి పంపించారని వెల్లడించింది. దొంగతనం కేసులో సునీతపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి 13 రోజులు గడుస్తున్నా.. ఆమెను ఎందుకు అరెస్టు చేయలేదన్న ప్రశ్నలు వస్తున్నాయి. ఆమెను కొట్టారని.. అరెస్టుకు ముందు ఆస్పత్రికి తీసుకువెళితే గాయాలు కనిపిస్తాయనే అరెస్టు చేయలేదన్న విమర్శలు వస్తున్నాయి.



### బాధ్యులపై చర్యలకు రేవంత్ ఆదేశం..

షాద్‌నగర్ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని సీఎం రేవంత్‌రెడ్డి పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. విషయం అమెరికా పర్యటనలో ఉన్న ఆయన దృష్టికి వెళ్లడంతో.. ఉన్నతాధికారులతో మాట్లాడారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని చెప్పారు. బాధితులకు న్యాయం చేయడంతో పాటు వారికి అండగా ఉంటామని రేవంత్ భరోసా ఇచ్చారు. రేవంత్ ఆదేశాలతో సైబరాబాద్ సీపీ అవినాశ్ మొహంతి విచారణకు ఆదేశించారు. షాద్‌నగర్ ఏసీపీ రంగస్వామి విచారణలో దళిత మహిళ పట్ల డీఐ అమానుషంగా ప్రవర్తించినట్లు తేలింది. దాంతో ఇన్‌స్పెక్టర్ రామిరెడ్డిని సిటీ ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌కు అటాచ్ చేస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు.

### డీఐపై అట్రాసిటీ కేసు పెట్టాలి..

షాద్‌నగర్ కమ్యూనిటీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సునీతను ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్.. ఎస్సీ, ఎస్టీ కమిషన్ మెంబర్ వెంకటయ్య ఆదివారం పరామర్శించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. మహిళను విచక్షణా రహితంగా కొట్టిన ఇన్‌స్పెక్టర్ రామిరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## న్యూయార్క్‌లో ముఖ్యమంత్రి రేవంత్..

**అమెరికా చేరిన రేవంత్ న్యూయార్క్‌లో సీఎంకు ఘన స్వాగతం**

**పెట్టుబడులే లక్ష్యంగా భేటీలు**

**రాష్ట్రాన్ని గొప్పగా అభివృద్ధి చేయడమే మనందరి కల : సీఎం**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ ఆర్థికాభివృద్ధి, ఉద్యోగ, ఉపాధి కల్పనకు దోహదపడే పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా అమెరికా వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం మధ్యాహ్నానికి న్యూయార్క్ నగరానికి చేరుకున్నారు. న్యూయార్క్ ఎయిర్‌పోర్టులో రేవంత్ బృందానికి ప్రవాస భారతీయులు ఘనస్వాగతం పలికారు. తెలంగాణ లో పెట్టుబడులే లక్ష్యంగా రేవంత్ బృందం పర్యటిస్తోంది. 10 రోజుల పాటు అమెరికా, దక్షిణకొరియాలో వివిధ నగరాల్లోని ప్రభుత్వ పెద్దలు, ప్రైవేటు వ్యాపార ప్రముఖులతో సమావేశాలు, చర్చల్లో బృందం పాల్గొననుంది. వారితో చర్చించి, రాష్ట్రంలో పెట్టుబడులను పెట్టాలని ఆహ్వానించనున్నారు. సీఎం రేవంత్ వెంట ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ సీఎస్ శాంతికుమారితో పాటు పలువురు ఉన్నతాధికారులు ఉన్నారు. కాగా "కీలకమైన న్యూయార్క్ నగరం నుంచే పెట్టుబడుల సాధన పర్యటన ప్రారంభించడం సముచితంగా భావిస్తున్నాను. తెలంగాణను మరింత గొప్పగా అభివృద్ధి చేసుకోవడం" అని సీఎం తన సందేశంలో పేర్కొన్నారని తెలంగాణ ముఖ్యమంత్రి కార్యాలయం ఎక్స్‌లో ట్వీట్ చేసింది.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
05-08-2024



## మల్టీపుల్ అవార్డు అందుకున్న బాలగంగాధర్



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

లైన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ సేవ సెక్రెటరీ బలగంగాధర్ లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ 320మల్టీపుల్ అవార్డు అందుకున్నారు. శనివారం సికింద్రాబాద్ నగరంలోని కొంపల్లిలో గల కేవీర్ కన్వెన్షన్ లో జరిగిన లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ 320 మల్టిపుల్ 2023-2024 అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో బోధన్ పట్టణానికి చెందిన లైన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ సేవ సెక్రెటరీ బలగంగాధర్ మల్టీపుల్ అవార్డు పొందారు. ఈ సందర్బంగా లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ సేవ తరపున కృతజ్ఞతలు తెలిపారు. లయన్స్ ఇంటర్నేషనల్ 320 ని ఇంటర్నేషనల్ స్థాయిలో నిలబెట్టిన డిస్టిక్ గవర్నర్ వేమూరి లక్ష్మికి కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ చైతన్య సాగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడిగా రవిసింగ్ ఏకగ్రీవ ఎన్నిక



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని షాపూర్ నగర్, గాజులరామారం లోని శ్రీ చైతన్య సాగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఏర్పాటు చేసుకోవడం జరిగింది.. భవన నిర్మాణ కార్మిక కమిటీలో ఎన్నో రోజుల నుంచి కార్మికుల పట్ల అండగా ఉంటూ కార్మికులకు ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడికి వెళ్లి న్యాయం చేసిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు రవి సింగ్ ను ఏకగ్రీవంగా శ్రీ చైతన్య సాగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది...ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 129 డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, ఈ కమిటీలో ఉప అధ్యక్షునిగా ఏం విట్టల్, రాజు సాగర్, ప్రధాన కార్యదర్శి సహదేవ్, అఖిల్ షేక్, కోశాధికారి బాబూజీ, తలారి దుర్గయ్య, నాగరాజు, డేవిడ్ రాజు, ఆర్గనైజర్ గా స్వామి, రమేష్ సాగర్, మాణిక్యం, నరసింహ, దాస్, అడ్వైజర్స్ పాండు సాగర్ ఎం.శ్రీను, ఎస్.శ్రీను,కమిటీ సభ్యులు పరశురాం, ఎం.రఫీ, రాము, లంబాడి రమేష్, రవి... నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ కార్యక్రమం తర్వాత జెండా ఆవిష్కరణ కమిటీ సభ్యులతో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, శ్రీ చైతన్య సాగర్ భవన నిర్మాణ కార్మిక కమిటీ సభ్యులు మరియు స్థానిక కార్మికలు తదితరులు పాల్గొన్నారు...

## చేనేత పని లేక కూలి పనికి వెళ్తున్న చేనేత కార్మికులు






టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

పుట్టపాక గ్రామంలోనే కాదు తెలంగాణ మొత్తం ఎన్నడూ లేని విధంగా చేనేత కార్మికులు తినడానికి తిండి కూడా లేని దుర్భర పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ 8 నెలల కాలంలో వెళ్ళదీస్తున్నారు.చేనేతలో ఎంతో నైపుణ్యం ఉన్న కార్మికులు కూడా ఇలా పుట్టపాక గ్రామంలోని సామల యాదయ్య అనే కార్మికుని వలె ఉపాధి హామీ పనికి చాలా మంది అనేక పనులకు వెళ్లడం జరుగుతుంది.కావున ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ ఆగస్ట్ 7 వ తారీ ఖున చేనేత దినోత్సవం రోజున అయిన కొత్త పథకాలు దేవుడెరుగు ఉన్న పథకాలు చేనేత మిత్ర, త్రిఫ్ట్ ఫండ్ పథకం చేనేత భీమా తదితర పథకాలను కొనసాగించాలి అని విజ్ఞప్తి చేస్తున్నాం

## వర్గీకరణ తీర్పుపై దేశ వ్యాప్త ఉద్యమం చేపడతాం



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

ఎస్సీ వర్గీకరణ తీర్పుపై దేశ వ్యాప్త ఉద్యమం చేపడతామని మాలమహానాడు నాయకులు హెచ్చరించారు.రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా వర్గీకరణ బిల్లు తీర్పుపై మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది ఈశ్వర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మాల మహానాడు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఎస్సి వర్గీకరణ చెల్లదని గతంలో వచ్చిన తీర్పుకు విరుద్ధంగా సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడంపై పునరాలోచించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రాలలో బిల్లు అమలు చెస్తే ఆ పార్టీ లకు పుట్ట గతులు ఉండవని హెచ్చరించారు.మోడీ న్యాయ నిపుణులపై ఒత్తిడి తీసుకొచ్చి వర్గీకరణ తీర్పు ఇప్పించారని ఆరోపించారు. తీర్పుపై బిజెపి నిర్ణయం మార్చుకోకపోతే ఆ పార్టీ నాయకులను గ్రామాలలో తిరగనియ్యమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చిట్టేటి మోహన్ రావు, జిల్లా కార్యదర్శి రవి, బోధన్ డివిజన్ అధ్యక్షులు మదాస్తూ శ్రావణ్ కుమార్, డివిజన్ కమిటి ఉపాధ్యక్షులు కారం స్వామి, జిల్లా ప్రతినిధులు ఆనంపల్లి ఎల్లయ్య, సూర్యకాంత్ వాగ్మారే, పల్నాటి యాదగిరి, డిస్కో సాయిలు, కోటగిరి మండల అధ్యక్షులు మీర్జాపురం సాయన్న, మధ్యాల లక్ష్మణ్, సలెన్ సంజీవ్, కొప్పర్గ సాయిలు, రాహుల్, విఠల్, అలోక్, గౌతం బోధన్ డివిజన్ కమిటీ, వివిధ మండల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# పాటల ద్వారా ప్రజలను చైతన్య పరచాలి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

అబ్దుల్లాపూర్మెట్ మండలం నిర్మాణ మహాసభ రావి నారాయణరెడ్డి కాలనీ పేస్ 2 సిపిఐ కార్యాలయంలో ముచ్చపోతు రాము అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రజానాట్య మండలి రంగారెడ్డి జిల్లా నిర్మాణ బాధ్యులు ముత్యాల యాది రెడ్డి విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు.ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ ప్రజా నాట్య మండలి పార్టీకి గుండెకాయ అని కళాకారులు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందుండి తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రముఖ పాత్ర వహించారని వారి సేవలు ఎన లేనివని కొనియాడారు. ముందు ముందు జరిగే ప్రజా పోరాటాలలో మీయొక్క పాటలతో, కళారూపాలతో ప్రజలను చైతన్యపరిచి ముందుకు తీసుకెళ్లాలని దానికి మా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉ ంటుందని తెలిపారు. తదుర నంతరం అబ్దుల్లాపూర్మెట్ మండల నూతన కమిటీఎన్నిక జరిగింది. కార్యక్రమంలో ప్రజానాట్య మండలి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వేణుగోపాల చారి, అబ్దుల్లాపూర్మెట్ మండల అధ్యక్షులుగా సీకిరాల శేఖర్, ఉపాధ్యక్షులుగా రానింగు సరస్వతి, ప్రధాన కార్యదర్శిగా ముచ్చపోతు రాము, సహాయ కార్యదర్శిగా దాసరి భాస్కర్, కోశాధికారిగా పగడాల మహేందర్ మరియు దాదిమల్ల నారాయణ, రామ్ చందర్, పోచయ్య, గడ్డం నరసింహ, మారేడు మధు, ముచ్చపోతు భాస్కర్, ఆమనగంటి లింగం, అంజి, మల్లేష్, వెంకన్న, విజయ్ తదితర కార్యవర్గ సభ్యులతో కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయింది.




## ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా భూక్య వినోద్ నాయక్



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా భూక్య నాయక్ ఎన్నికయ్యారు. శనివారం రంగారెడ్డి జిల్లా ఏఐఎస్ఎఫ్ నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో అబ్దుల్లాపూర్మెట్ మండల విద్యార్థి నాయకుడిగా నియమిస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్ నాయకులు తెలిపారు. తనపై విశ్వాసంతో బాధ్యతలు అప్పగించిన ఏఐఎస్ఎఫ్ నాయకులకు, తన ఎన్నికకు కృషిచేసిన సిపిఐ రాష్ట్ర జిల్లా స్థాయి నాయకులకు వినోద్ నాయక్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## మూసి వంతెన బ్రిడ్జి పైన రోడ్డు మరమ్మతుల కోసం నిధులు కేటాయించిన ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు

టైమ్స్ ఆఫ్ వార్తా వలిగొండ ఆగస్టు 3.



భువనగిరి చిట్యాల రోడ్డు మార్గంలో వలిగొండ మూసి వంతెన పైన ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు గుంతల మయం కావటంతో.గత కొన్ని రోజుల నుండి ప్రయాణికులు విద్యార్థులు ఈ రోడ్డు గుండా ప్రయాణం చేయాలంటే చాలా ఇబ్బందులకు గురవుతున్నారు అలాగే ప్రమాదాలు జరుగుతున్నవి ఇట్టి విషయాన్ని తెలుసుకొని మూసి వంతెన ను పరిశీలించిన మన ప్రియతమా నేత భువనగిరి శాసన సభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు మరమత్తుల గురించి అధికారతో మాట్లాడి వలిగొండ మూసి వంతెనపైన కొత్త రోడ్ కోసం 30,04,948 లక్షల రూ" మంజూరు చేయించడం జరిగింది. వారికి వలిగొండ పట్టణ మరియు మండల ప్రజలు ప్రత్యేక ధన్యవాలు తెలియజేయడం జరిగింది.

# రైతే దేశానికి వెన్నుముక్క

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
### స్వయంగా వరి నారు మోసి పొలంలోకి దిగి వరి
### నాట్లు వేసిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు
### రైతులతో ప్రేమగా మాట్లాడిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

ఆదివారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ ఆనుకుని ఉన్న ఔరంగాబాద్ గొల్ల నారాయణ రైతు పొలంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు వారాంతంలో ఇద్దరు పిల్లలను తీసుకుని రైతులతో కలిసి వరి నాట్లువేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు సుమారుగా70,000 రైతులకు గాను 447 కోట్ల రైతు రుణమాఫీ నిధులు ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందని తెలిపారు.లాభదాయక సాగు చేసే దిశగా ప్రభుత్వం పనిచేస్తుందని అందుకు తోడ్పడునివ్వడానికే పెద్ద ఎత్తున రుణమాఫీ చేసిందని రైతులకు వివరించారు.నారు మడి నుంచి పంట అమ్మకం వరకు ప్రతి దశలో రైతుకు అండగా ఉంటూ అవసరమైన సలహాలు, సూచనలు అందజేసి రైతు లాభదాయక సాగు చేసే దిశగా అధికారులు పని చేయాలని ఆదేశించారు. వరి నాట్లు వేస్తున్న రైతుల పొలాలను పరిశీలించి, సాగు పద్ధతులను, పంటలో వచ్చే లాభం, సాగులో ఎదురవుతున్న ఇబ్బందులు, తదితర అంశాలపై రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.



## పండుగల పరమార్థం పై విద్యార్థులకు అవగాహన కోసమే కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బోనాల పండుగ నిదర్శనమని, తెలంగాణలో జరుపుకునే అన్ని పండుగలలో బోనాల పండుగ ప్రత్యేకత వేరని, మనం జరుపుకునే ప్రతి పండుగ వెనుక అర్థం పరమార్థం దాగి ఉంటుందని, గతంలో గ్రామీణ ప్రాంతాల్లో బోనాల పండుగను గ్రామస్తులందరూ కలిసి కన్నుల పండుగ జరుపుకునే వారని, నేడు ఆ సాంప్రదాయం పట్టణాలకు కూడా విస్తరించి ప్రతి కాలనీలో బోనాల పండుగలను అంగరంగ వైభవంగా కాలనీవాసులంతా కలసి జరుపుకుంటున్నారని శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సతీష్ అన్నారు.శనివారం శ్రీ చైతన్య సీబీఎస్ఈ పాఠశాల హయత్ నగర్ లోని ఖల్సా బ్రాంచ్ లో ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా నిర్వహించిన బోనాల పండుగ ఉత్సవానికి ఆయన ప్రత్యేక అతిథిగా విచ్చేసి పాల్గొన్నారు. పండుగలు ఆచార వ్యవహారాలు సంస్కృతి యాంత్రిక జీవనశైలి నుండి బయటపడేసి నూతన ఉత్సాహాన్ని నింపేందుకు ఉపయోగపడతాయన్నారు. మన పూర్వీకుల నుండి వస్తున్న సంస్కృతి సాంప్రదాయాలను నేటితరం విద్యార్థులు తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని, అందుకే తమ పాఠశాలలో బోనాల పండుగ కార్యక్రమాన్ని నిర్వహించి పండుగ ప్రత్యేకతపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ వెంకటరెడ్డి,కో - ఆర్డినేటర్ రవి, ప్రిన్సిపల్ శ్రీమతి కిరణ్మయి, డీన్ మోహన్,ఏ.వో శేఖర్,ఇన్చార్జి ఉమాకాంత్, ప్రైమరీ ఇన్చార్జి విజయలక్ష్మి,ఉపాధ్యాయిని, ఉ పాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆషాడ మాసం బోనాల ఉత్సవాలు ఆఖరి రోజు న ఘనంగా జరిగాయి...

### ముఖ్య అతిధులు గా ప్రత్యేక పూజలు చేసిన,
### ఇంచార్జి బండి రమేష్, జీవిఆర్...

టైమ్స్ ఆఫ్ వార్త -కూకట్ పల్లి

ఆషాడ మాసం బోనాల ఉత్సవాలు ఆఖరి రోజైన ఆదివారం పలు చోట్ల ఘనంగా జరిగాయి మూసాపేట జనతా నగర్ లోని బండి మైసమ్మ ఆలయంలో ఆషాడ మాసం సందర్భంగా బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు అమ్మవారికి ప్రత్యేక పూజలు అలంకరణ చేశారు ఈ కార్యక్రమానికి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. నిర్వాహకులకు పండుగ శుభాకాంక్షలు అందజేశారు కార్యక్రమంలో గొట్టిముక్కుల వెంకటేశ్వరరావు ,గడ్డం శీను, ఆర్ సాయిలు, పి నరసింహ, పి సత్యనారాయణ, చిత్తారి ఎల్లయ్య, ఎం నరసింహ తదితరులు పాల్గొన్నారు...



## మెనూ ప్రకారం భోజనం అందించాలి

### డీఈవో దుర్గాప్రసాద్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

మెనూ ప్రకారం భోజనం అందించకపోతే చర్యలు తప్పవని డీఈవో దుర్గాప్రసాద్ హెచ్చరించారు.కోటగిరి మండలం కొత్తపల్లి గ్రామం ప్రాథమిక పాఠశాలలో సరైన భోజనం అందించకపోవడంపై ఫిర్యాదులు రావడంతో ఆదివారం ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా భోజన ఏజెన్సీల నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తీరు మార్చు కోవాలని, లేకపోతే ఏజెన్సీని తొలగిస్తామని హెచ్చ రించారు. ఆయన వెంట తహ సిల్దార్ గంగాధర్, కాంప్లెక్స్ ఉ పాధ్యాయులు, తదితరులు, ఉ న్నారు.



# ఏప్రిల్ లో కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన పంటలకు

# నష్టపరిహారం చెల్లించడంలో కాంగ్రెస్ విఫలం

### బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండల లక్ష్మీనారాయణ



**టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:**
బీజేపీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతం కోసం నిర్వహిస్తున్న మండల కార్యవర్గ సమావేశాల్లో భాగంగా ఆదివారం చందూర్ మండల కేంద్రంలో పార్టీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగాబీజేపీరాష్ట్రఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ హాజరై మార్గదర్శకం చేశారు. ఈ సందర్భంగా రానున్న స్థానిక సంస్థల్లో అనుసరించాల్సిన వ్యూహాల పైచర్చించారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...మొన్న ఏప్రిల్ లో కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన పంటలకు పంట నష్టపరిహారం ఇస్తామని చెప్పి కాంగ్రెస్ నాయకులు ఇప్పటి వరకు ఇవ్వకుండా మొఖంచాటేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు.రైతు కూలీలకు రైతు భరోసా పేరు మీద ఇస్తామన్న 12 వేలు ఏమయ్యాయని ప్రశ్నించారు?రైతులకు,కౌలు రైతులకు, రైతు కూలీలకు ఒక్కరికి కూడా ఇప్పటివరకు రైతు బంధు పైసలుఅందలేవనిఅరపించారు.రైతు బంధు పైసలు 10 వేల నుండి 15 వేలకు ఎప్పుడు పెంచుతారో చెప్పాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతు బంధు నిధులను దారి మళ్లించి రైతు రుణమాఫీ పేరిట చెప్తూ.. ఎన్నికల ముందు లేని షరతులు ఇప్పుడు పెట్టి రైతులను మోసంచేస్తున్నారని దుయ్యబట్టారు.రైతు రుణమాఫీ కానీ రైతులు ఎవరిని అడగాలో తెలియక వాళ్ల పరిస్థితి ఘోరంగా తయారైందని అన్నారు. రైతులతో పెట్టుకున్న వాళ్లకు రైతన్నలే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్లశ్రీనివాస్ గుప్త,కామారెడ్డి జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్,మండల అధ్యక్షులు విట్ఠల్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అర్కల సాయరెడ్డి,మాజీ ఎంపీటీసీ నరెడ్ల నర్సింలు,మండల ప్రధాన కార్యదర్శులు గణేష్ సింగ్,చరణ్,కిసాన్ మోర్చా అధ్యక్షులు రాజు రెడ్డి,జహీరాబాద్ పార్లమెంట్ ఐటీ సెల్ కో కన్వీనర్ సుమంత్ రెడ్డి,బీజేవైయం మండల అధ్యక్షులు సాహిత్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు తోట రాజు,గాండ్ల శ్రీనివాస్,శక్తి కేంద్రం ఇన్ చార్జ్ కృష్ణ మూర్తి,మైనార్టీ మోర్చా అధ్యక్షులు షకీల్,యోగేష్ గౌడ్,బాలు రెడ్డి,కృష్ణ గౌడ్,సంగని మహేష్,సాయి భవాని,శంకర్ రెడ్డి, సాయిరాం, హన్మండ్లు, తోపాటు బిజెపి నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

## చౌటుప్పల్ లో సబ్ కోర్ట్ ఏర్పాటు చేయాలని-

### టి ఎస్ సి వి అధ్యక్షుడు

#### న్యాయవాది నర్రి స్వామి కురుమ



**టైమ్స్ ఆఫ్ వార్త - చౌటుప్పల్**
చౌటుప్పల్ పట్టణంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించడం జరిగింది సమావేశానికి స్థానిక నాయకులు రామ ప్రతిజ్ఞ చారి అధ్యక్షత వహించారు తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునుగోడు నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి చౌటుప్పల్ కోర్ట్ బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ చౌటుప్పల్లో సబ్ కోర్టు ఏర్పాటు చేసే వరకు మన తెలంగాణ సామాజిక చైతన్య వేదిక కార్యకర్తలంతా పోరాటాలు నిర్వహించాలని ప్రజల్లో చైతన్యాన్ని కలిగించాలని వివిధ పార్టీలు సామాజిక సంఘాలు నిర్వహించే అఖిలపక్ష సమావేశాల్లో పాల్గొనాలని సూచించారు సబ్ కోర్ట్ చౌటుప్పల్ లో కాకుండా రామన్నపేటలో ఏర్పాటు చేస్తే నారాయణపురం పోచంపల్లి అన్ని గ్రామాల్లోని ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయి కాబట్టి ప్రతి ఒక్కరు కూడా సబ్ చౌటుప్పల్ లో ఏర్పడే విధంగా కృషి చేయాలని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక నాయకులు పట్నం రమేష్ , ముసం చంద్రశేఖర్, నరసింహ, కొలను ఈశ్వర్, వీరస్వామి, గణేష్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో మాదిగల విజయోత్సవ ర్యాలీని విజయవంతం చేయాలి



**టైమ్స్ ఆఫ్ వార్త వలిగొండ ఆగస్టు 3.**
ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూల తీర్పు వచ్చిన శుభ సందర్భంగా ఆగస్ట్ 13 న భువనగిరి లో మాదిగల విజయోత్సవ ర్యాలీ ని విజయవంత చెయ్యాలని కోరారు. ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో రహదారి బంగ్లా లో జరిగిన మాదిగ ఆత్మీయుల సమావేశంలో వలిగొండ బాలరాజు రిపోర్టర్:

# దళితుల జీవనస్థితిగతులపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలి

### ఆల్ మాలా స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అంగరి ప్రదీప్

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**



తెలంగాణ రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాల జాబితాలో పొందుపరిచిన 59 కులాల యొక్క విద్య,ఉద్యోగ, జనాభా, ఆర్థిక రంగాలకు సంబంధించిన దళితుల జీవనస్థితి గతులపై శ్వేత పత్రం విడుదల చేయాలని ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అంగరి ప్రదీప్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆగస్టు ఒకటో తారీకు రోజున భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు రాష్ట్రాలకు వర్గీకరణ చేసుకునే వెసులుబాటు ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రమే దేశంలో ముందుగా ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తుందని అవసరమైతే ప్రస్తుతం ఇచ్చిన ప్రభుత్వ నోటిఫికేషన్లలో ఆర్డినెన్స్ తీసుకువస్తామన్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు నిజంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దళితులపైన నిజమైన ప్రేమ ఉంటే కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో మరియు చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ లో చెప్పిన విధంగా ఎస్సీ రిజర్వేషన్ల పెంపును ఎస్సీల జనాభా ధమాషా ప్రకారం 18 శాతానికి పెంచాలని, రాష్ట్రంలో మూడు ఎస్సీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసి అన్యాయానికి గురైన వర్గాలకు వారి కార్పొరేషన్ల ద్వారా ఆర్థిక తోడ్పాటు అందించాలని సూచించారు. రాష్ట్రంలో దళితుల స్థితిగతులపై సమగ్ర అధ్యయనం చేసి అందరి సందేహాలను నివృత్తి చేసిన తర్వాతనే వర్గీకరణ పై ముందుకెళ్లాలని లేనిపక్షంలో గతంలో చంద్రబాబుకు పట్టిన గతే మళ్లీ పునరావృతం అవుతుందని హెచ్చరించారు.

## బిఎస్ఎన్ఎల్ నెట్ వర్క్ సంస్థ నిర్లక్ష్యపు పనులతో రోడ్డుకు ఇరువైపులా తవ్వకాలు బురదమయం

### వాహనాల రాకపోకలకు ఎదురైనా ఇబ్బందులు....

#### గ్రామస్తులు రోడ్డు శుభ్రత..



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండలం వీరాపుర్ గ్రామంలో బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ సంస్థ రోడ్డుకు ఇరువైపులా తవ్వకాలు జరిపి పుడిచిన పనుల నిర్లక్ష్యంతో రోడ్డు పై బురదతో నిండి ప్రజలకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వీటిని గ్రహించిన గ్రామస్తులు,కాంగ్రెస్ నాయకులు,గ్రామస్తులు పంచాయతీ సిబ్బందితో దగ్గర ఉండి రోడ్డు శుభ్రత చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తడుకల్ నారా గౌడ్. ఎర్రోళ్ల గంగారం, మొగులాన్ సాబ్. కుర్మ లక్ష్మణ్,మోచి రామచందర్,కొమ్ము సాయిలు. పోచ్చయ్య హన్మ గౌడ్,పాల్గొన్నారు.

## మెదక్ ప్రభుత్వ వైద్య కళాశాల అనుమతి పెండింగ్

### పెండింగ్ పై స్పందించిన బీజేవైఎం మెదక్ జిల్లా అధ్యక్షులు



**టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్**
2023 లో ఉన్న బి ర్ ఎస్ ప్రభుత్వం అప్పుడున్న ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు గారు ఎన్నికల దృశ్య ఆగ మేఘాల మీద వైద్య కళాశాల శంకుస్థాపన చేయడం జరిగింది ఈ వైద్య కళాశాల 2024 సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభిస్తామని సీట్లను భర్తీ చేస్తామని ఒక భవనాన్ని అద్దెకు తీసుకొని ఏర్పాటు చేశారు కానీ మెడికల్ కళాశాల మెరుపుతీగలా మిగిలిపోయింది మెడికల్ కళాశాలకు మౌలిక సదుపాయాలు ఏమి అవసరము ఏర్పాట్లు ఏమి చేసుకోవాలో తెలియని స్థితిలో ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు ఉన్నారు జాతీయ వైద్య కమిషన్ మెదక్ మెడికల్ కాలేజ్ అనుమతి నిరాకరించడానికి ముఖ్య కారణం జిల్లా అధికారులు స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు గారు మరియు ఉమ్మడి జిల్లా లో ఉన్న వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారు వీళ్ళ నిర్లక్ష్యం వల్లనే అనుమతి నిరాకరించడం జరిగింది ఒకప్పుడు కెసిఆర్ సీఎం గా ఉన్నప్పుడు మెదక్ పై సవతి తల్లి ప్రేమ చూపించేవాళ్లు నేడు రేవంత్ రెడ్డి గారు ఎన్నికల ప్రచారంలో రాందాస్ చౌరస్తాలో కెసిఆర్ లాగా మెదక్ ప్రజలని మోసం చేయను అని అదే బాటలో నడవడం సిగ్గుచేటు మెడికల్ కళాశాలకి లోటుపాట్లను సవరించుకొని మెదక్ వైద్య కళాశాల అనుమతులు వచ్చేలా 2024లో ఈ సంవత్సరం లోనే తరగతులు ప్రారంభించాలని లేనియెడల బీజేవైఎం పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందని తెలపడం జరిగింది ఈ సమావేశం లో బీజేవైఎం మెదక్ జిల్లా అధ్యక్షులు సతీష్ పటేల్ గారు,జిల్లా అధికారప్రతినిధి నర్సింగ్ గారు, జిల్లా ఉపాధ్యక్షులు రాహుల్, సాయి గారు పాల్గొన్నారు..

## పుట్టపాక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థ నారాయణపురం**
మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో చెక్కులు మంజూరు చేశారు దేప వెంకట్ రెడ్డి 60000/-ముంత అంజయ్య 29 500/-గంజి సిద్ధప్ప 28 500/-పున్న రాజు 18500/-రూపాయల చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గజం సత్యనారాయణ, కర్నాటి ప్రవీణ్,సామల మార్ కొండయ్య, దేప ప్రతాపరెడ్డి ,గంజి కృష్ణయ్య ,గజం సత్యనారాయణ, కానుగుల యాదయ్య, జెల్ల మార్కండేయ, పెంబల్ల కృష్ణ,గజం రమేష్, దేప ప్రవీణ్ రెడ్డి, గంజి వెంకటేశం, గోలి సాంబయ్య, పగిడిమర్రి భావనారుషి, బోల్లెపల్లి లక్ష్మణ్, రావిరాల సత్యనారాయణ, పున్న చంద్రశేఖర్, బాత రాజు లక్ష్మణ్, బయ్యశేఖర్, కర్నాటి శ్రీశైలం, కర్నాటి శేఖర్, ముంతశేఖర్, మొదలగు వారు పాల్గొన్నారు

## ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ జిల్లా సభ్యులకు బాన్సువాడలో ఘన సన్మానం



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడ పట్టణంలోని స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం ఆవరణలో కామారెడ్డి జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ సభ్యులు నెలవారి సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కామారెడ్డి జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆసం శ్రీనివాస్, రాష్ట్ర సహాయ కార్యదర్శి ప్రభు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండా నవీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి హరాలే సురేష్, జిల్లా కోశాధికారి భూపాల్ రెడ్డిలను వారితో పాటు జిల్లా సభ్యులను ఘనంగా పూలమాల, జ్ఞాపికా,శాలులతో సన్మానించి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

## స్నేహితుల దినోత్సవం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి కాంగ్రెస్ వర్గం నాయకులు ఏర్పాటుచేసిన స్నేహితుల దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ,మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి హాజరై మార్గదర్శకం చేశారు. ఈ సందర్భంగా స్నేహం గొప్పదనం గురించి పలువురు మాట్లాడారు. ప్రాణానికన్నా- స్నేహం మిన్న.. అనే రీతిలో అందరూ మెద లలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏనుగు రవీందర్ రెడ్డి వర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాత బాలకృష్ణ గుప్తా, అంబర్ సింగ్, మాజీ వార్డు సభ్యులు లాయక్, అక్బర్ తో పాటు తదితరులు, పాల్గొన్నారు.

## ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం, ప్రజల నమ్మకాన్ని నిలబెడతాం



**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**
శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని శిల్ప లేఔట్లో పర్యటించిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్..శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ,మౌళికవసతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు,ఈ సందర్భంగా కాలనీలో బస్తీలో ఉన్న సమస్యలను స్థానికులు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ దృష్టికి తీసుకురావడం జరిగింది. అనంతరం ఆయా కాలనీలలో పర్యటించి స్థానికంగా ఉన్న సమస్యలను పరిశీలించారు అనంతరం సంబంధిత అధికారులకు సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు,కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
05-08-2024


## పి ఓ డబ్ల్యు నిజామాబాద్ నగర కార్యవర్గం ఏర్పాటు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పిఓడబ్ల్యు నిజామాబాద్ నగర 7వ మహాసభ నగరంలో కోటగల్లిలో జరిగింది. ఇందులో భాగంగా మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ప్రగతిశీల మహిళా సంఘం నగర అధ్యక్షురాలుగా నీలం లక్ష్మి, ఉపాధ్యక్షురాలు ఆకుల సబితా, ప్రధాన కార్యదర్శి గొంట్యాల సంజన, సహాయ కార్యదర్శి శాంతక్క, కోశాధికారి పొన్ను మానస, కార్యవర్గ సభ్యులుగా ఉ మారణి, రాజ్యలక్ష్మి, తంకడి రేఖ, మశాల్కర్ సురేఖ, ఆనంతక్క, వనమాల మాధవి, గంగా, పావని, లక్ష్మి లను మహాసభ ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు ఆకుల అరుణ తెలిపారు. ఈ మహాసభలో పలు తీర్మానాలను చేశారు. మద్యానికి వ్యతిరేకంగా, అశ్లీల సాహిత్యానికి వ్యతిరేకంగా, స్త్రీ పురుష సమానత్వం కోసం, స్వయం నిర్ణయాధికర స్వేచ్ఛ కోసం పోరాడాలని, నగరంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలని తీర్మానించారు.

## భవన నిర్మాణ కార్మికులు కార్మిక సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన టిపిసిసి లేబర్ సెల్ అధ్యక్షులు సప్పిడి భాస్కర్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

టి పి సి సి. లేబర్ సెల్ కూకట్ పల్లి నియోజకవర్గం కార్మికుల తరఫున జాయింట్ కమీషనర్ ఆఫ్ లేబర్ కి మనవి చేసింది ఏమనగా ముఖ్యంగా మా కూకట్ పల్లి నియోజకవర్గం లో అత్యధికంగా నివసిస్తున్న వారిలో భవన నిర్మాణ కార్మికులు ఇతర నిర్మాణ కార్మికులు ఉన్నారు.కేంద్ర ప్రభుత్వం 1996 స లో భవన నిర్మాణ ఇతర నిర్మాణ రంగములో పని చేసే కార్మికుల సంక్షేమానికై చట్టం చేయబడింది. ఈ చట్ట పరిధిలో లబ్ధిదారులుగా నమోదు కాబడిన ప్రతి లబ్ధిదారునికి చట్ట రీత్య ఏర్పాటు చేయబడిన సంక్షేమ మండలి ద్వారా కార్మిక శాఖ లో అమలు చేస్తున్న పథకాలు ముఖ్యం గా ఆర్థిక సహాయం (సహజ మరణం-రూ 1,00000/-, ప్రమాదవశాత్తు మరణిస్తే- రూ 6,00000/-,వివాహ కానుక - 30,000/- ( ఇద్దరు కుమార్తె లకు), ప్రసూతి సహాయము- 30,000/- ( రెండు కాన్పుల వరకు ), శాశ్వత అంగవైకల్య సహాయము- 5,00000/- ( పూర్తి శాశ్వత అంగవై కల్య ), అంగవై కల్య సహాయ ఉపకరణాలు - వీల్ చైర్, మూడు చక్రాల సైకిల్ ,అంత్యక్రియల నిమిత్తము - రూ - 30,000/- , తాత్కాలిక అశక్తత సహాయం - రూ 4500/- మూడు నెలల వరకు



నైపుణ్యాన్ని పెంపొదించే శిక్షణ - నిర్మాణ శిక్షణా సంస్థల ద్వారా, ఆధారితులకు వివిధ వృత్తులలో శిక్షణ,) అందించే ఆర్థిక సహాయం ఉన్నాయి. అలాగే లబ్ది దారులుగా నమోదు చేసుకోని నిర్మాణ కార్మికులకు కూడా అందించే ఆర్థిక సహాయము ఉన్నాయి. పని లో ఉండగా ప్రమాదవశాత్తు మరణించినచో అతని కుటుంబ సభ్యులకు రూ. 50,000/- 50% కన్నా ఎక్కువ అంగవై కల్య కలిగిన వారికి రూ- 20,000/-50% కన్నా తక్కువ అంగవై కల్యము వారికి రూ-10,000/-ఆర్థిక సహాయం నిర్మాణ కార్మికులకు ప్రయోజనాలు ఉన్నాయి. కార్మిక శాఖ లోని ఈ భీమా పథక గురించి నిర్మాణ రంగ కార్మికులకు చాలా మందికి అవగాహన లేదు మీ కార్మిక శాఖ ద్వారా కార్మికులకు రక్షించడానికి ప్రయోజనం పొందేదుకు అమలు చేస్తున్న ఈ పథకాలు లబ్ధిదారులకు అర్హత ప్రమాణాలు, అప్లికేషన్ విధానాలు, ప్రయోజనాలు మరియు కవరేజ్ వివరాలు ఏదయినా ఇతర సంబంధిత సమాచారం భవన నిర్మాణ కార్మికులకు మద్దతు ఇవ్వడానికి మీ డిపార్టుమెంట్ ద్వారా కార్యక్రమాలు చేపట్టి అర్హులైన కార్మికులకు ప్రయోజనం పొందడం లో మీ శాఖ ద్వారా న్యాయం చేయగలరని ఆశిస్తున్నాను. టి. పి. సి. సి . లేబర్ సెల్ ఐ. న్.టి.యు.సి. ఆధ్వర్యంలో కార్మిక శాఖ చట్టం భీమా పథకాల గురించి అవగాహన కార్యక్రమాలు చేపట్టి అలాగే సోషల్ మీడియా ద్వారా అప్లికేషన్ విధానాలు, ప్రయోజనాల గురించి కార్మికులకు తెలియజేసి కార్మికులకు లబ్ధిపొందడంలో టి. పి. సి. సి . లేబర్ సెల్ నుండి కృషి చేస్తాము మీ శాఖ ద్వారా కూడ అన్ని కార్మిక సంఘాల ద్వారా ఇతర సంఘాల ద్వారా, సోషల్ మీడియా ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టి కూకట్ పల్లి నియోజకవర్గం లోని అర్హులైన కార్మికులందరికి లబ్ధిపొందడం లో సహాయం చేయగలరని మనవిచేస్తున్నాను మీ సహాయానికి ధన్యవాదాలు కూకట్ పల్లి నియోజకవర్గం లో ని అర్హులైన భవన నిర్మాణ కార్మికులు ఇతర నిర్మాణ రంగములో పని చేయు కార్మికులందరు కార్మిక శాఖ భీమా ని దరఖాస్తు చేసుకొని లబ్ధిపొందాలని కోరుతున్నాను, సప్పిడి భాస్కర్ . ప్రెసిడెంట్. టి. పి. సి. సి. లేబర్ సెల్ కూకట్ పల్లి నియోజకవర్గం...

## ప్రజలంతా ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని,రుద్రచండి హెూమంలో పాల్గొన్న

### బిజెపి రాష్ట కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు...



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ప్రజలంతా ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కట్టా మైసమ్మ తల్లిని దర్శించుకున్న - వడ్డేపల్లి రాజేశ్వరరావు బాలానగర్ డివిజన్ పరిధిలోని కట్ట మైసమ్మ ఆలయంలో జరుగుతున్న రుద్రచండి హెూమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు దాసరి శంకర రెడ్డి ఆహ్వానం మేరకు ఆషాడ మాసం చివరి ఆదివారం రోజు కట్టమైసమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న రుద్ర చండీ హెూమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు విచ్చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వారికి ఘన స్వాగతం పలికి సన్మానం చేశారు అనంతరం ఆలయ అర్చకులు అమ్మవారికి మంగళహారతులు ఇచ్చి రాజేశ్వరరావుని ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సురేందర్ రెడ్డి కాలనీవాసులు పాల్గొన్నారు

## ఇసుక అక్రమ రవాణా పై న్యాయవాదులు ఇచ్చిన ఫిర్యాదుపై హైకోర్టు సుమోటోగా స్వీకరణ



టైమ్స్ ఆఫ్ వార్త -బిచ్కుంద.

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని ఇసుక అక్రమ తవ్వకాలపై బిచ్కుంద బారాసోసియేషన్ ఇచ్చిన లేక పై హైకోర్టు సుమోటోగా ప్రజా ప్రయోజనాల వ్యాజ్యంగా పరిగణలోకి తీసుకుంద క్రింది స్థాయి నుండి పై స్థాయి అధికారులు ప్రైవేట్ వ్యక్తులతో తుమ్మకు కావడంతో ఏదేచ్ఛగా అక్రమ తవ్వకాలు జరగడంతో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రకాష్ హైకోర్టుకు లేఖ రాశారు పోలీసు రెవెన్యూ ఖనిజాభివృద్ధి సంస్థ రూపాయి కారు ఒప్పందంతో రోజుకి 30 లక్షల ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుందని అనుమతులు పూర్తి అయినప్పటికీ కూడా రాజకీయ అధికారుల అండదండలతో 30 లక్షల క్యూబిక్ మీటర్ల లోతు తోడినప్పటికీ అధికారులు కేవలం 18 లక్షల క్యూబిక్ మీటర్లే మైనింగ్ జరిగినట్టు తప్పుడు సమాచారం ఇచ్చినారు ఈ లేఖను ప్రజాప్రయోజన వ్యాజ్యంగా తీసుకున్న హైకోర్టు.. ప్రతివాదులుగా భూగర్భ, గనులు, రెవెన్యూ, హెూం, రవాణా శాఖల ముఖ్య కార్యదర్శులు, గనులశాఖ ఎండీ, సహాయ డైరెక్టర్, కామారెడ్డి కలెక్టర్, ఎస్పీ, బిచ్కుంద తహసీల్దారులను చేర్చింది. దీనిపై ప్రధాన న్యాయమూర్తితో కూడిన ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టే అవకాశం ఉంది.

## అసాంఘిక కార్యక్రమాలకు అడ్డా శ్రీరస్తు బార్ అండ్ రెస్టారెంట్ సీజ్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:





అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారి ఇటీవల ఓ యువతి అత్యాచారానికి పరోక్షంగా కారణమై ఎలాంటి అనుమతులు లేకుండా నడుపుతున్న సాగర్ రింగ్ రోడ్డు సమీపంలోని ఓంకార్ నగర్ యశోధర కాలనీ లో గల బొమ్మరిల్లు కంప్లెలోని శ్రీ రస్తూ బార్ అండ్ రెస్టారెంట్ హెూటల్ ను వనస్థలిపురం ఇన్స్పెక్టర్ విజ్ఞప్తి మేరకు రాచకొండ సిపి సుధీర్ బాబు ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా కందుకూరు సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ ఆధ్వర్యంలో ఆదివారం సీజ్ చేయడం జరిగింది.పగలు రాత్రి అనే తేడా లేకుండా కస్టమర్లను మద్యం సేవించేదుకు,గదులలో వుండేందుకు అనుమతిస్తూ సాధారణ ప్రజలకు ఇబ్బంది కలిగించేలా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు కొనసాగించే హెూటళ్ళు,బార్ అండ్ రెస్టారెంట్లు వాటిని ప్రోత్సహించే వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## రాణాకలాన్ శివారులో ట్రాన్స్‌ఫార్మర్ రాగి తీగ చోరీ



టైమ్స్ ఆఫ్ వార్త -ఎడపల్లి



గుర్తు తెలియని దుండగులు ట్రాన్స్‌ఫార్మర్‌ను ధ్వంసం చేసి అందులోని విలువైన రాగి తీగను దోచుకెళ్లిన ఘటన ఎడపల్లి మండల పరిధిలోని రాణాకలాన్ గ్రామ శివారులో చోటుచేసుకుంది. స్థానికరైతు పాల్డ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ శివారులో వ్యవసాయ పొలం వద్ద విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను గుర్తు తెలియని దుండగులు శనివారం రాత్రి ధ్వంసం చేసి అందులోని విలువైన రాగి తీగను, దోచుకెళ్లారు.ఆదివారం అటుగా వెళ్లిన రైతు ట్రాన్స్ ఫార్మర్ చోరికి గురైనట్లుగా గుర్తించి విద్యుత్ అధికారులకు సమాచారం అందజేశారు. పాల్డ శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.గతంలో కూడా చోరికి గురైనట్లు రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

## గోరింటాకు సంబరాలు నిర్వహించిన తుంగతుర్తి పట్టణ మహిళలు



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి మండలంలోని రిటైర్డ్ ఉపాధ్యాయ భవనంలో ఈరోజు ఆషాడ మాసంలో చివరి రోజు రావడం తో అంత పట్టణంలోని మహిళలంతా గోరింటాకు నూరి తయారు చేసుకుని మహిళలంతా ఒకరికి ఒకరు చేతులకు పెట్టి సంతోషంగా ఆటపాటలతో ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలోనే గోరంట ఆకును చేతులకు కాళ్లకు పెట్టుకొని ఎర్రటి రంగులతో డిజైన్లతో కలకలలాడే లా మహిళలు ముస్తాబవుతున్నారు,గత సాంప్రదాయాల దృశ్య ఈ సాంప్రదాయాన్ని మర్చిపోకుండా మహిళలందరు కలిసిమెలిసి సంతోషంగా కలకాలం కుటుంబాలు చల్లగా ఉండాలని కోరుకుంటూ ఆషాడ మాసంలో గోరింటాకు పండుగను ఘనంగా జరుపుకుంటారు తుంగతుర్తి పట్టణ మహిళలు.

## తెలంగాణ రాష్ట్ర సైకిల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా విజయ్ కాంత్ రావు

### ఘనంగా సన్మానించిన జిల్లా సైక్లింగ్ అసోసియేషన్

### సెప్టెంబర్ నెలలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సౌత్ జోన్ ఉమెన్ సైక్లింగ్ ఛాంపియన్షిప్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్





తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా నిజామాబాద్ జిల్లాకు చెందిన భూలోకం విజయ్ కాంత్ రావు ఎన్నికయ్యారు. ఇటీవల హైదరాబాద్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర సైకిల్ నూతన కార్యవర్గంలో విజయ్ కాంత్ రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నిజామబాద్ జిల్లా సైక్లింగ్ సంఘము ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం సమావేశం నిర్వహించి ఆయనను ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సెప్టెంబర్ లో నిజామాబాద్ జిల్లాలో జరగనున్న ఖేలో ఇండియా సౌత్ జోన్ మహిళలల సైక్లింగ్ పోటీలో దక్షిణ భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు చెందిన మహిళలు, బాలికలు పాల్గొంటారని విజయ్ కాంత్ రావు తెలిపారు. సైక్లింగ్ క్రీడారంగాభివృద్ధికి ఉపయోగపడాలని కార్యవర్గ సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జీ. వి. కృపాకర్ రెడ్డి , ఉపాధ్యక్షులు సుబేదార్ రాజకుమార్, పి. నర్సింగ్ రావ్, సంయుక్త కార్యదర్శి రాకేష్ కుమార్, ఏ. నరేష్ కుమార్, సభ్యులు దుర్గ మల్లేష్, శరత్ కుమార్ గౌడ్, శ్రీధర్ రావు, చంద్ర శేఖర్, గడ్డం రవి తదితరులు పాల్గొన్నారు.

## సంగీత సాహిత్య నృత్య సేవా కళా సమ్మేళనం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి పురస్కారాల వేడుక

టైమ్స్ ఆఫ్ వార్త - మెండోరా

ముక్కాల్ మండలం పోలీస్ స్టేషన్ లో రక్షక భటుడు గా విధులు నిర్వహిస్తూ సాహిత్య.నృత్య సామాజిక సేవ రంగాలలో అహర్నిశలు సేవలకు ఉత్తమ రచయితగా నిజామాబాద్ అంబేద్కర్ భవన్‌లో రాష్ట్రస్థాయి పురస్కార వేడుక లలో ఉత్తమ కవిగా తొగర్ల సురేష్ అవార్డు (ఏ.ఎస్సై) (యూనివర్సిటీ అధ్యక్షులు రవి శ్రీ అందజేసినారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రముఖ కవులు తదితరులు పాల్గొన్నారు.



## కవి కాసర్లకు సినారె పురస్కారం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

నిజామాబాద్ జిల్లాకు చెందిన ప్రముఖ కవి, రచయిత డాక్టర్ కాసర్ల నరేశ్ రావు, రాష్ట్రస్థాయిలో అందించే సినారె పురస్కారం - 2024 కు ఎంపికైనారని సంస్థ నిర్వాహకులు డాక్టర్ పోరెడ్డి రంగయ్య తెలియజేసారు. హైద్రాబాద్ లోని మహాకవి సి.నా.రె. కళాపీఠం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం రాష్ట్రస్థాయిలో సాహిత్యరంగంలో విశేష కృషి చేస్తున్న వారిని ఎన్నిక చేసి ఈ పురస్కారాన్ని అందిస్తారు. ఈ సంవత్సరానికి డాక్టర్ కాసర్ల కు ఈ పురస్కారం దక్కింది. గత మూడు దశాబ్దాలుగా ఇందూరు జిల్లా సాహిత్యక్షేత్రంలో కాసర్ల సేవలు అందిస్తున్నారు. కవిగా పది పుస్తకాలను రచించారు. రచయితగా కథలు, వ్యాసాలు అందించారు. పరిశోధకులుగా, సాహిత్య గృహ గ్రంథాలయ నిర్వాహకులుగా, తెలుగు పాఠ్యపుస్తక రచయితగా ఉన్నారు. ఇందూరు జిల్లా బాలసాహిత్య వేదిక అధ్యక్షులుగా బాలసాహిత్య వికాసానికి కృషి చేస్తున్నారు. సిరికొండ మండలం గడ్కోలు స్వస్థలంగా ఉన్న డాక్టర్ కాసర్ల నగరంలోని సీతారాంనగర్ కాలనీలో నివాసముంటున్నారు. వృత్తి రిత్యా తెలుగు ఉపాధ్యాయులైన కాసర్ల ప్రస్తుతం మోపాల్ మండలం లోని సిర్పూర్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్నారు. ఈ నెల పదిన హైద్రాబాద్ లో జరిగే సినారె కళాపీఠం వారి కార్యక్రమంలో ఈ అవార్డు కాసర్ల అందుకోనున్నారు. తెలుగు సాహిత్యరంగంలో ప్రతిష్ఠాత్మకంగా భావించే, రాష్ట్రస్థాయి "సినారె పురస్కారం" కు కాసర్ల ఎంపిక కావడం పట్ల ఇందూరు కవులు హర్షం వ్యక్తం చేసారు.

## ఎమ్మెల్యేకు ఫ్రెండ్షిప్ డే శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి

స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఆదివారంనాడు తిరుమలగిరి మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ కు ఫ్రెండ్షిప్ డే శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వగృహమైన అడ్డగూడూరు మండలం ధర్మారం గ్రామానికి వెళ్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిసి స్నేహితుల దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మందుల సామేల్ నాయకత్వంలో తుంగతుర్తి అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.నియోజకవర్గ ప్రజలంతా ఈ సంవత్సరం మొత్తం అన్నదమ్ముల వలె కలిసి మెలిసి ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ దరావత్ జిమ్మి లాల్,జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్ధన్,మీడియా ఇన్చార్జి కందుకూరు లక్ష్మయ్య,మున్సిపాలిటీ అధ్యక్షులు పేరాల వీరేష్,వై నవీన్,పత్తెపురం సుధాకర్,దరావత్ రాములు నాయక్, పాల్గొన్నారు.

## బస్సు డిపో సాధన కమిటీ కన్వీనర్‌గా కడెం లింగయ్య ఎన్నిక



టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి

బస్ డిపోను తక్షణమే ఏర్పాటు చేయాలని ఇది తిరుమలగిరి ప్రజల చిరకాల వాంఛ అని గతంలో ఏనాడో రావలసిన బస్ డిపో ఇప్పటివరకు రాలేదని ఇప్పుడు కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న బస్ డిపోల లో వెంటనే తిరుమలగిరిలో డిపో ఏర్పాటు చేయాలని ప్రతిపక్ష పార్టీల నాయకులు మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డిమాండ్ చేశారు. అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో బస్ డిపో సాధన కమిటీ కన్వీనర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. బస్ డిపో సాధన కమిటీ కన్వీనర్ గా కడెం లింగయ్యను, సభ్యులుగా మూల రవీందర్ రెడ్డి, వై దీన్ దయాల్, ఎంఆర్పిఎస్ కందుకూరి సోమయ్య, ఎవరెస్ట్ యూత్ ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి ఉపేందర్, ముత్తినేని హనుమంతు, అనంతుల శ్రీనివాస్, ఎస్కే పాషా, గాదరబోయిన లింగయ్య, గంట బిక్షం రెడ్డి, దయా యాదవ్, తన్నీరు రాంప్రబు, పయ్యావుల వెంకన్న, కొండ సోమయ్య, హనుమంతు వేల్పుల లింగయ్య, చిలకల రమేషు, కందుకూరి ప్రవీన్ ఎన్నిక కాగా ఈ కార్యక్రమం లో తిరుమలగిరి గ్రామ ప్రజలు, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

## వయనాడ్‌లో 365కు పెరిగిన మరణాలు

### ఇంకా 206 మంది గల్లంతు

వయనాడ్: వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడ్డ విషాదంలో మృతుల సంఖ్య 365కు చేరుకున్నట్లు అధికారులు ప్రకటించారు. మృతుల్లో 30 మంది చిన్నారులున్నారు. మరో 206 మంది గల్లంతయ్యారని, వారిని వెతికేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు. ఆరో రోజు సహాయక చర్యల్లోనూ మృతదేహాలు లభ్యమవుతున్నాయే తప్ప.. సజీవంగా ఎవరూ కనిపించడం లేదని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 148 మృతదేహాలను గుర్తించినట్లు తెలిపారు. గాలింపు చర్యలను సోమవారంతో ముగిస్తామని ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రకటించారు. 93 పునరావాస కేంద్రాల్లో 10 వేల మంది ఆశ్రయం పొందుతున్నారన్నారు. కాగా.. కేరళలో వరద, భారీ వర్షాలు ఇంకా బీభత్సం సృష్టిస్తున్నాయి. ఆదివారం సూచిపారా ప్రాంతంలో వరదలో చిక్కుకుపోయిన ఐదుగురు వ్యక్తులను కాపాడినట్లు వాయుసేన తెలిపింది. వయనాడ్ విషాదం గురించి పోలీసులు, అగ్నిమాపక శాఖ, విపత్తు నిర్వహణ విభాగాలకు తొలుత సమాచారం అందించిన మహిళ నీతూ జోజో కూడా వరదలో కొట్టుకుపోయినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు, వయనాడ్ విషాదాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించడం సాధ్యం కాదని బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి వి.మురళీధరన్ అన్నారు. కేంద్ర మంత్రి సురేశ్ గోపీ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అయితే.. కేంద్రం అవసరమైన సాయాన్ని అందజేస్తుందని వీరిద్దరూ చెప్పారు.

# బిజెపి అగ్రవర్ణాల పార్టీ

**అందుకే కార్మిక హక్కులను రద్దు చేసింది**
**అంబానీ ఆదానీలకు కొమ్ము కాస్తుంది బిజెపి**
**కమ్యూనిస్టు పార్టీతోనే కార్మిక, పేద, బడుగు బలహీన వర్గాలకు సంక్షేమం**
**బలాబలాలు చూపించబోయేందుకు అసెంబ్లీ వేదిక కాదు**
**అసెంబ్లీని గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఎమ్మెల్యే పై ఉంది**
**అసెంబ్లీని చేపల మార్కెట్ చేయవద్దు**
**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, వైద్యం ఉచితంగా అందించాలి**
**మోడీ ప్రభుత్వం బడా పారిశ్రామిక వేత్తలకు కోట్ల రూపాయలు బకాయిలు మాఫీ చేయడం సరికాదు**
**పసుపు బోర్డు అని చెప్పి ఓట్లు అడిగిన అరవింద్ బోర్డ్ ఊసే లేదు**
**మీడియా సమావేశంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

భారతీయ జనతా పార్టీ కేవలం ఆస్తి అంతస్తులు పేరున్న అంబానీ ఆదాని లాంటి వారి పార్టీ మాత్రమే కానీ పేదలకు సహాయం చేసి వారిని ఆదుకునే విధంగా ఆలోచించే పార్టీ కాదని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం సిపిఐ పార్టీ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లాల రాజకీయ శిక్షణ తరగతులు, ఏఐటీయూసీ అభినందన సభ కార్యక్రమానికి విచ్చేసి ఆయన టి ఎన్ జీ ఓ భవన్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ముందుగా సిపిఐ పార్టీ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సిపిఐ ఎమ్మెల్యే సాంబశివరావును ఘనంగా సన్మానించారు. సమస్యలు పరిష్కరించాలని వివిధ సంఘాల ఆధ్వర్యంలో సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. కేంద్రంలో మోడీ ప్రభుత్వం గాని, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం గానీ బడ్జెట్ కేటాయింపు అనేది ఏమాత్రం పేద వాడికి అందుతుందో లేదో అని చూడకుండా లెక్కలు వేసి చూస్తున్నరే తప్ప ఎంతవరకు అందుతుందని చూడటం లేదని అన్నారు. ఈ రంగానికి ఇంత అంటూ బడ్జెట్ పెడుతున్నారని, ఆ బడ్జెట్ పేదలకు పూర్తిగా లబ్ధి చేకూరడం లేదన్నారు. ప్రభుత్వాలు పేదవానికి డైరెక్టుగా లబ్ధి చేకూరే పథకాలు ప్రవేశపెట్టాలని అన్నారు. నరేంద్రమోడీ ప్రభుత్వం బడా పారిశ్రామిక వేత్తలకు 30 లక్షల కోట్ల రూపాయలు బకాయిలు మాఫీ చేశారని, పేదలకు మాత్రం చెయ్యటానికి మనసు ఒప్పడం లేదని అన్నారు. అసెంబ్లీలో పేదల పక్షాన మాట్లాడే గొంతుకలు కరువయ్యాయని అన్నారు. నిజామాబాద్ లో మోడీ ద్వారా హామీ ఇప్పించిన ఎంపీ ధర్మపురి అరవింద్ పసుపు బోర్డు ఎక్కడ పెట్టాడో చూపించాలని, రెండో సారి గెలిచిన అరవింద్ బోర్డ్ ఊసే లేదని బోర్డు తెస్తారా లేదా అని ప్రశ్నించారు. ఇకపోతే ఎమ్మెల్యేలు అసెంబ్లీలో బూతులు తిట్టుకుంటూ, సహనం కోల్పోయి ఒకరినొకరు నిందించుకోవడం ఎక్కువైందని, ఇలా చేస్తున్న ఎమ్మెల్యేలపై వేటువేయాలని అన్నారు. ఎమ్మెల్యేలను అసెంబ్లీకి పంపించేది ప్రజల సమస్యల పై పోరాటం చేస్తారని గాని, వారి స్వలాభం కోసం కాదని గుర్తు చేశారు. పేదల తరుపున మాట్లాడేది ఒక్క సిపిఐ పార్టీ ఎర్ర జండా పార్టీలేనని ఆయన గుర్తు చేశారు. ఎన్ని ప్రభుత్వాలు ఏలినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉ ందని, పేదవాని సమస్యలు మాత్రం తీరటం లేదన్నారు. దీంతో పేదవాడు పేదవాడిగానే మిగులుతున్నాడని పేదవాని పక్షాన నిలిచే పార్టీ సిపిఐ పార్టీ అన్నారు. నేను ఎక్కడికి వెళ్ళినా మాకు ఇవ్వి కావాలని ప్రజలు కోరుతున్నారని, మా సమస్యలు అసెంబ్లీలో లేవనేత్తాలని అడుగుతున్నారని అన్నారు. రానున్న రోజుల్లో సిపిఐ పార్టీకి మంచి రోజులు రానున్నాయని పూర్తి చేశారు. అసంఘటిత రంగ కార్మికులను దోపిడీ చేసేందుకు ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు అంటూ వివిధ పేర్లతో ముందుకు వస్తున్నారన్నారు. అసంఘటిత రంగం కార్మికులు రెండు కోట్లకు పైగా ఉన్నారని, ఈ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వడం అందించాలన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించాలని అన్నారు.అసంఘటితరంగా కార్మికులకు ఒకటో తారీకు జీతాలు అందటం లేదని అన్నారు. ప్రతి పేదవానికి ఎంత చదివితే అంత విద్య,ఉచిత వైద్యం అందించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.అసలైన పేదల పక్షాన పోరాడే జెండా సిపిఐ జెండా అన్నారు.ఈ విషయాన్ని అసెంబ్లీలో చూశారని గుర్తు చేశారు. ప్రతి పేదవానికి నేరుగా సాయం చేసే విధంగా సంక్షేమ పథకాలు రూపొందించాలని, ఇండైరెక్టుగా అందించే బడ్జెట్ వల్ల ఉపయోగము ఉన్నప్పటికీ పేదవారికి లబ్ధి చేకూరడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ, సిపిఐ జిల్లా కార్యదర్శి పి. సుధాకర్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య, సిపిఐ కార్యవర్గ సభ్యులు సాయిలు, విఠల్ గౌడ్, చక్రపాణి, వివిధ సంఘాల బాధ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుంగతుర్తి మహిళా రైతు ఉత్పత్తిదారుల కంపెనీ కి తాళం

**ఈ షాపు ఎప్పుడూ మూసివేతేనా అని రైతుల ఆవేదన సంబంధిత అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలి**

**రైతు చిలుక ఆంజనేయులు**



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిది

మండలంలో రైతులకు తక్కువ ధరతో పురుగు మందులు పిండి బస్తాలు రైతులకు ఉపయోగపడే యంత్రాలు సబ్సిడీపై ఇస్తామని ఇయ్యకుండానే మూసివే సి ఉండడంతో పలు గ్రామాల రైతులు మేము ఎక్కడ కొనుగోలు చేసిన ధరలు ఎక్కువగా ఉన్నాయని తక్షణమే జిల్లా అధికారులు ఈ కేంద్రం గోల్మాల్ ను ఎంక్వైరీ చేయాల నీ రైతు చిలుకల ఆంజనేయులు డిమాండ్,తుంగతుర్తి మండలం లోని మెయిన్ రోడ్డు పై గత కొన్ని నెలల నుండి మహిళా రైతు ఉత్పత్తిదారుల కంపెనీ కేంద్రాన్ని ప్రారంభించి కొన్ని నెలలు అయినప్పటికీ రైతులకు మాత్రం అందుబాటులో లేకపోవడంతో మండల పరిధిలోని పలు గ్రామాల రైతులు మాకు ఈ కేంద్రంలో ఏ ఐటమ్ కూడా దొరకడం లేదని రైతు గొట్టిపర్తి గ్రామానికి చెందిన చిలుకల ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కేంద్రానికి మండలంలో మహిళా సమాఖ్య సంఘాలతో 10 లక్షల నుండి 15 లక్షల వరకు ప్రభుత్వం ఈ సంఘానికి ఇచ్చి రైతులకు అందుబాటులో ఉండే విధంగా పిండి బస్తాలను, విత్తనాలను, పురుగుమందులను ఇవ్వాలనే తలంపుతో ప్రారంభోత్సవం చేశారు కానీ ఈ సంస్థ ఒక నెల కూడా సరిగా ఏ ఐటమ్ కూడా అమ్మకుండా షాపును మూసి వేస్తున్నారు ఈ షాపును మెయింటైన్ చేయడానికి ఒక వ్యక్తిని కూడా పెట్టారు వారికి జీతాలు ఇస్తూ షాపు కిరాయి కట్టుతూ ఒక్క రోజు కూడా సరుకులను అందుబాటులో ఉంచకుండా సరైన సీజన్లో కూడా ఏమి ఐటెంలు లేకుండా షాపును మూసివేయడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, ఈ మండలంలో ఉన్న అగ్రికల్చర్ అధికారులు కూడా పట్టించుకోకపోవడం జిల్లా అధికారులు కూడా తనిఖీలు చేయకపోవడంతో ఈ సంస్థలో భారీ ఎత్తున అవినీతి జరిగిందని తక్షణమే వీరిపై చర్యలు తీసుకొని ఈ సంస్థలో జరుగుతున్న అవకతవకలను బయటపెట్టి అధికారులను సస్పెండ్ చేయాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు. లేనియెడల మండల అధికారులకు జిల్లా అధికారులకు మా రైతుల తరపున మెమోరాండం ఇస్తామని హెచ్చరించారు.

## తుంగతుర్తి కెనరా బ్యాంకులో రైతులకు రుణమాఫీ కాదా

**మండలంలో 6000 మంది రైతులు రుణం తీసుకోగా అందులో 1500 మందికి రుణమాఫీ అయింది**

**తక్షణమే జిల్లా అధికారులు మా కెనరా బ్యాంకులో రైతుల రుణమాఫీని అమలు చేయాలి**

**గొట్టిపర్తి గ్రామానికి చెందిన రైతు రామగిరి నరేష్ వెల్లడి**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిది



తుంగతుర్తి మండల పరిధిలోని పలు గ్రామాల రైతులకు తుంగతుర్తి కెనరా బ్యాంకులో మా పాసుబుక్కులు పెట్టి రుణం తీసుకున్న అందరికీ రుణమాఫీ కావడం లేదని గగ్గోలు పెడుతున్న రైతులు. ఈ బ్యాంకులో మొత్తం రుణం తీసుకు న్న వారు 6000 మంది ఇప్పుడు రుణమాఫీ అయింది 1500 మందికి మాత్రమే కతిమ్మ వాళ్లకు రుణమాఫీ కాదా అని గొట్టిపర్తి గ్రామా నికి చెందిన రైతు నరేష్ పత్రిక సమావేశంలో మాట్లాడుతూ అన్ని బ్యాంకులలో 2018 నుంచి 2023 వరకు ఒక కుటుంబంలో రెండు లక్షల వరకు మాఫీ చేస్తున్నామని ముఖ్యమంత్రి మంత్రులు ప్రతిష్టాత్మకంగా రైతులకు రుణమాఫీ చేశామని చెప్పడంతో వారికి పాలాభిషేకం కూడా చేశారు కానీ తీరా తుంగతుర్తి కెనరా బ్యాంకులో వారి ఇష్టం వచ్చినట్లు కొంతమంది రైతులను మాత్రమే రుణము తీసుకున్నట్లుగా లెక్కలు పై అధికారులకు రాతపూర్వకంగా ఈయడంతో 4,500 మంది రైతులకు రుణమాఫీ కావడం లేదు ఇది ఎక్కడ అన్యాయం అని రైతులు గగ్గోలు పెడుతున్నారు. అన్ని బ్యాంకులలో ఒక పద్ధతి ఉంటే ఈ బ్యాంకులో మాత్రం ఆ బ్యాంకు మేనేజర్ అధికారులు చెప్పిందే వేదం ఇంత జరుగుతున్నప్పటికీ రైతులు గత వారం రోజుల నుండి గగ్గోలు పెట్టినప్పటికీ ఈ కెనరా బ్యాంకు అధికారులు మాత్రం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు కావున మా యందు దయవుంచి మాకు రుణమాఫీ అయ్యేవిధంగా జిల్లా అధికారులు చర్యలు చేపట్టాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు లేనియెడల తుంగతుర్తి కెనరా బ్యాంకు ను తాళం వేసి, ధర్నా చేపడుతామని హెచ్చరిస్తూ మేము ఎక్కడికైనా సిద్ధమని తుంగతుర్తి మండల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి మా అందరి రుణమాఫీని అమలు చేయాలని కోరుతున్నారు..

## ఆరేండ్ల నుంచి ఆరు కి.మీ కట్టలే..!

(మొదటి పేజీ తరువాయి)..

గతంలో ఈ ప్రాంత ఎంపీగా గెలిచిన రేవంత్‌రెడ్డి ఎలివేటర్ కారిడార్ నిర్మాణ పనుల్లో జరుగుతున్న జాప్యంపై అనేక సార్లు పార్లమెంటులో ప్రశ్నించారని గుర్తుచేశారు. ఈ మధ్య కాలంలో స్వయంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి ఫ్లై ఓవర్ సమస్యను వివరించామని తెలిపారు. నూతన టెండర్లతో పనులు చేసేందుకు అవకాశం ఇచ్చారని, అయితే వ్యయం రూ.200 నుంచి రూ.300 కోట్ల వరకు పెరిగే అవకాశం ఉందని చెప్పారు. మరో పది రోజుల్లో పనులు ప్రారంభించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

### వచ్చే ఎన్నికల నాటికి రాష్ట్రంలో 175 అసెంబ్లీ స్థానాలు

వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి తెలంగాణలో 175 అసెంబ్లీ స్థానాలు అవుతాయని, అందులో 135 స్థానాలను మళ్లీ కాంగ్రెస్ కైవసం చేసుకొని అధికారంలోకి వస్తుందని, రేవంత్ రెడ్డే మళ్ళీ సీఎం అవుతారని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి కృషి చేస్తున్నామని, అందులో భాగంగానే రూ.31 వేల కోట్లతో రైతు రుణమాఫీ చేసినట్టు తెలిపారు. బాధ్యత కలిగిన ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న కేసీఆర్.. ప్రజా సమస్యలపై మాట్లాడేందుకు కనీసం అసెంబ్లీకి రాలేదని, ఇదేనా కేసీఆర్ చిత్తశుద్ధి అని ప్రశ్నించారు.

## గ్రూప్1పోస్టులపై సర్వత్రా చర్చ

(మొదటి పేజీ తరువాయి)..

తర్వాత రెండో నోటిఫికేషన్ అవుతుంది. అయితే కొత్త నోటిఫికేషన్‌లో ఎన్ని పోస్టులు ఉ ంటాయి..? గత నోటిఫికేషన్ కంటే అధికంగా ఉంటాయా..? తక్కువగా ఉంటాయా..? అని నిరుద్యోగ అభ్యర్థులు చర్చించుకుంటున్నారు.

### సివిల్స్ ప్రిపేరయ్యే అభ్యర్థులు సైతం

రాష్ట్రంలో మరో గ్రూప్ 1 నోటిఫికేషన్‌కు సివిల్స్‌కు ప్రిపేపరవుతున్న అభ్యర్థులు సైతం హాజరయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. సివిల్ సర్వీసెస్ పరీక్షలు, గ్రూప్ 1 పరీక్షల విధానం దాదాపుగా ఒకే విధంగా ఉంటుంది. గ్రూప్ 1కు సివిల్స్ మాదిరిగానే ప్రిలిమినరీ, మెయిన్స్ అనే రెండు దశలు ఉంటే, సివిల్స్‌కు ప్రిలిమినరీ, మెయిన్స్‌తో పాటు ఇంటర్వ్యూ అనే మూడో దశ ఉ ంటుంది. సివిల్స్, గ్రూప్ 1కు సిలబస్ కూడా ఇంచుమించు సమానంగా ఉంటుంది. దాంతో సివిల్ సర్వీసెస్‌కు సిద్ధమవుతున్న అభ్యర్థుల్లో అధిక శాతం గ్రూప్ 1 కూడా సిద్ధమయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ అభ్యర్థులకు సివిల్ సర్వీసెస్ పరీక్షలతో పాటు గ్రూప్ 1 సిలబస్‌ను అనుసంధానం చేసుకుంటూ సిద్ధమయ్యే అవకాశం ఉంటుంది. వీరితోపాటు సాఫ్ట్‌వేర్ ఉ ద్యోగాలు చేస్తూ లక్షల్లో జీతాలు తీసుకుంటున్న వారితో పాటు ఎంబిబిఎస్ పూర్తి చేసిన వైద్యులు సైతం గ్రూప్ 1కి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.



జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

సోమవారం,
05-08-2024



# రేవంత్ సార్... జర జర్నలిస్టులను పట్టించుకోండి..?

## మీడియా అకాడమీ ఛైర్మెన్ నియామకం చేపట్టి చేతులు దులుపుకుంటే సరిపోతుందా...?

టైమ్స్ఆఫ్ వార్త-బ్యూరో:



గడిచిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సయంలో కాంగ్రెస్ పార్టీ అనేక వర్గాలకు అనేక హామీలను ఇచ్చింది. తాము అధికారం లోకి వస్తే సర్వజనుల సంక్షేమమే ధ్యేయమని మ్యానిఫెస్టో రూపొందించింది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రజలు నమ్మి ఈ పార్టీకి పట్టంకట్టిన విషయం విదితమే. అయితే ఎన్నో ఆశల నడుమ రేవంత్ రెడ్డి సర్కార్ కొలువుదీరింది. ఈ క్రమంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే కొన్ని హామీలను అమలు చేస్తూ కొన్ని వర్గాలను సంతృప్తిపరుస్తున్న విషయం కూడా తెలిసిం దే. అయితే తెలంగాణలో రేవంత్ సర్కార్ గతంలో ఇచ్చిన హామీల అమలును పట్టించుకోవడం లేదంటూ కొన్ని వర్గాలు రోడ్డెక్కుతున్న సందర్భాలు మెల్లిగా మొదలయ్యాయి. ఉద్యోగాల భర్తీ విషయంలో నిరుద్యోగులు నిరసనలు, ధర్నాలు చేస్తున్నారు. రాను రాను ఈ ఆందోళనలు, ధర్నాలు, అసెంబ్లీ ముట్టడులు మరింత పెరగడం సర్వసాధా రణమే. అయితే పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో తమకు న్యాయం జరగ లేదని తీవ్రంగా గాయపడిన వర్గాల్లో పాత్రికేయ రంగం కూడా ప్రధానమైనదే. అధికారంలో పదేండ్లు ఉన్న కేసీఆర్ జర్నలిస్టులను పట్టించుకున్న పాపానపోలేదనే విమర్శ బలంగా ఉన్నవిషయం తెలిసిందే. పైగా జర్నలిస్టుల మీద అక్రమ కేసులు బనాయించి ఆ వర్గాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నది కాదన లేని సత్యం. ఈ క్రమంలో బీఆర్ఎస్ గద్దె దిగి కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి రావాలని గట్టిగా కోరుకు న్న వారిలో పాత్రికేయులు ముందువరుసలో ఉంటారు. జర్నలిస్టులు కోరుకున్నట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరింది. సీఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రులుగా సీనియర్ నేతలు, పాత్రికేయుల సాధకబాధలు తెలిసినవారు ప్రభుత్వంలో కీలక బాధ్యతలు తీసుకున్నారు. ఇక మన సమస్యలు పరిష్కారం అవుతాయని జర్నలిస్టులంతా కొండంత ఆశపెట్టుకున్నారు. అయితే వేలాదిమంది జర్నలిస్టులు పెట్టుకున్న ఆశలను నెరవేర్చాల్సిన ప్రధాన బాధ్యతను రేవంత్ సర్కార్ విస్మరించిందనే అనుమానాలు, ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. తూతూ మంత్రంగా ఎవరి అభిప్రాయాలు తీసుకోకుండా మీడియా అకాడమీ చైర్మన్ నియామకం చేపట్టి యావత్ జర్నలిస్టు లోకాన్ని సంతృప్తి పర్చినట్లుగా రేవంత్ వ్యవహారం ఉంది. అసలు మీడియా అకాడమీ చైర్మన్ నియామకమే వివాదాస్పదంగా ఉంది. ఒక పార్టీలో కీలక పోస్టులో ఉండి, ఇంకా ఆ పదవికి రాజీనామా చేయని వ్యక్తిని మీడియా అకాడమీ చైర్మన్గా ఎలా నియమించారనే విమర్శలు కూడా విన్పిస్తున్నాయి. పైగా మీడియా అకాడమీకి కొత్త చైర్మన్ వస్తే తమ సమస్యల పరిష్కారం ఉంటుందని ఆశించిన పాత్రికేయులకు నిరుత్సాహమే మిగిలింది. గడిచిన ప్రభుత్వ హయాంలో ఉన్న మీడియా అకాడమీ ఛైర్మెనే నయం అనే లెక్కన కొత్త చైర్మన్ పని తీరు ఉన్నదని జర్నలిస్టు వర్గాలు అంటున్నాయి. ఇప్పటివరకూ పాత్రికేయ సమస్యల మీద మీడియా అకాడమీ ఏం చర్యలు తీసుకుందో తెలియదు...? మారుతున్న కాలానికనుగుణంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ముందుండి చేపట్టిన చర్యలు శూన్యం. ఏకపక్షంగా ఇంకా తను ఓ యూనియన్ నేతగానే, ఓ వర్గం నేతగానే కొత్త చైర్మన్ వ్యవహారశ్కెలి ఉందే తప్ప యావత్ పాత్రికేయులంతా తమ వారే అని వారి సమస్యల పరిష్కారా నికి అన్ని వర్గాలవారితో చర్చించి, ఒక అధ్యయనం చేద్దాం అనే ఆలోచన ఏ కోశాన లేకపోవడం చూస్తే కేవలం పాలకు లే మారారు తప్ప విధానాలు అవే అనే విషయం అవగత మవుతోందని కొందరు జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఇక మీడియా అకాడమీ చైర్మన్ని నియమించాం.. రాష్ట్రంలో ఉన్న జర్నలిస్టులందరిని ఆయన సంతృప్తి పర్చుతా డనే లెక్కన సీఎం రేవంత్ తీరు ఉన్నది. గతంలో మేం అధికారంలోకి వస్తే జర్నలిస్టుల బతుకులను బాగు చేస్తామని ఇచ్చిన హామీలు, చేసిన ప్రసంగాలన్నీ వట్టివేనని క్రమంగా తేలిపోతున్నాయి. జర్నలిజాన్నే నమ్ముకుని ప్రజలకు, ప్రభుత్వా లకు మధ్య వారధిగా ఉంటూ నిఖార్సయిన పాత్రికేయులు రాష్ట్రంలో అనేకం ఉన్నారు. ఇప్పటికీ వారికి ఎక్కడా ఇండ్ల జాగలు దక్కలేదు. సరియైన వేతనాలు లేక, కుటుంబ పోషణ భారమై, అనేక అగచాట్లు పడుతున్న పాత్రికే యులు లెక్కలే నంత మంది ఉన్నారు. ఇలాంటి వారందరిని ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు పెడచెవిన పెట్టడం విచారకం. ఇప్పటికైనా ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కా రానికి సీనియర్ పాత్రికేయుల ఆధ్వర్యంలో ఓ అధ్యయన కమిటీని చిత్త శుద్ధితో వేసి సమస్యల పరిష్కా రానికి కృషిచేయాలి. ఈ అధ్యయన కమిటీకి నిర్ణీత కాల పరిమితి పెట్టి జర్నలి స్టులంటే ఎవరు..? అక్రిడేషన్పై వైఖరి ఏంటి..? జర్నలిస్టుల కు ఇండ్ల జాగలను ఏ ప్రాతిపదికన ఇవ్వాలి..? వర్కింగ్ జర్నలిస్టులను ఎలా గుర్తించాలి...? అక్రిడేషన్ల అమ్మకాలపై ఎలాంటి నిర్ణయం తీసుకోవాలి...? మారిన కాలానుగుణంగా సమాచార చట్టాలను ఎలా సవరించాలి...? అనివార్యమైన డిజిటల్ మీడియా విషయం లో ఎలాంటి వైఖరి ఉండాలి....? డిజిటల్ మీడియా విలేకర్ల ను ఎలా గుర్తించాలి...? ఇలా అనేక అంశాలపై అధ్యయనం చేయాలి. ఈ క్రమంలో రాష్ట్రంలో ఉన్న అన్ని జర్నలిస్టు సంఘాలను, పాత్రికేయుల అభిప్రాయాలను చిత్తశుద్ధితో సేకరించాలి. అప్పుడే జర్నలి స్టుల సమస్యల పరిష్కారంలో ముందడుగు పడుతుంది తప్ప, పైపైన ఎన్ని మాటలు చెప్పినా అదంతా వృథా ప్రయాసే. మరి ఈ విషయంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం విషయంలో సీఎం రేవంత్ నిర్ణయం ఎట్లుంటదో చూడాలి..? చిత్తశుద్ధితో ప్రయత్నిస్తారా..? లేక జర్నలిస్టులంటే ఏదో ఓ కార్పోరేట్ మీడియాలకు ఇంటర్వ్యూలు ఇవ్వడం. మరికొంత మంది దళారి పాత్రికేయులకు పదవులను ఇచ్చి, చేతులు దులుపుకుంటే సరిపోతుందనే వైఖరిని అవలంభిస్తారో..? చూడాలి. అయితే రాష్ట్రంలో హామీల అమలుకు, సమస్యల పరిష్కారానికి అనేక వర్గాలు రోడ్డెక్కుతున్నాయి. ప్రభుత్వ వైఖరిపై మండిపడుతున్నాయి. ఈ కోవలో జర్నలిస్టు సంఘా లు కూడా రోడ్డెక్కక తప్పేలా లేదని కొందరు పాత్రికేయు లంటున్నారు. అప్పుడే ప్రభుత్వా నికి తమ గోడు చేరుతుందని వారు అంటున్నారు. ఈ దిశగా ఇప్పటికే కొన్ని జర్నలిస్టు సంఘాలు వినతిపత్రాలు ఇవ్వడం, పాద యాత్రలను చేపట్టడం, వంటి కార్యక్రమాలను మొదలు పెట్టారు. అయితే ఇవేవీ ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా ఉండవనేది జగమెరిగిన సత్యం. ఎందుకంటే అధి కారంలో ఉన్న పాలకులెప్పుడూ సామాన్య పాత్రికేయుల పక్షాన ఉన్న చరిత్ర లేదు. అధికారం లో ఉన్నన్నాళ్ళూ కార్పోరేట్ మీడియాలకు వత్తాసు పలుకు తూ వారి సేవలో తరించిపోతుంటారు. ఇందుకు రేవంత్ సర్కార్ ఏం మినహాయింపు కాదు. అలాంటప్పుడు ఒక్కటే మార్గం. జర్నలిస్టుల సంక్షేమం విషయంలో పట్టింపులేని పాలకులకు చురుకు పుట్టేలా అక్షరాలు సంధించాల్సిందే. పాలకుల చేవలేని తనాన్ని ఎండగట్టాల్సిందే. ఆ దిశగా అక్షర తూటాలను పేల్చాల్సిందే. రానున్న రోజుల్లో జర్నలిస్టుల పక్షాన 'కే.ఆర్. ఉన్నమాట' అదే చేస్తుంది.

**మానసాని కృష్ణా రెడ్డి, 9618616110.**

## బాధిత కుటుంబానికి నిత్యావసర వస్తువులు అందించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ఆఫ్ వార్త-రాయపర్తి:



వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఘట్టికల్లు గ్రామంలో నరసింహుల సోమయ్య (60) అనే వ్యక్తి అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి 75కిలోల రైస్ బ్యాగ్, 15 లీటర్ల నూనె పీపా డబ్బాను గ్రామ పెద్దల ఆధ్వర్యంలో వారి కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో ఇల్లంద మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముద్రబోయిన వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మహిళ అధ్యక్షురాలు మూనీత, ఎన్ఎస్యు పిహెచ్సి సుధాకర్, వరంగల్ జిల్లా ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడు గబ్బెట బాబు, కోలా సంపత్, నాయకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సెర్ప్ వార్షిక ఆడిట్ తోనే అక్రమాలకు చెక్

### లోపాలకు, దిద్దుబాటులకు చర్యలు తప్పవు

### డిఆర్డిఏ ఫైనాన్స్, పెన్షన్ విభాగం అధికారి పరమాత్మ

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



సెర్ప్ వార్షిక ఆడిట్ తోనే గ్రామ, మండల సమైక్యలలో అక్రమాలను ఎలాంటి ఆస్కారం లేకుండా చెక్ పెట్టవచ్చని డిఆర్డిఏ ఫైనాన్స్, పెన్షన్ విభాగం జిల్లా అధికారి పరమాత్మ అన్నారు. వర్ధన్నపేట మండలంలోని బృందావన మండల మహిళా సమైక్య కార్యాలయంలో పర్వతగిరి, రాయపర్తి, వర్ధన్నపేట, సంగెం మండలాల గ్రామ, మండల సమైక్యలకు ఆడిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పరమాత్మ మాట్లాడుతూ... ప్రభుత్వ నిబంధనల ప్రకారం గౌరవ డిఆర్డిఓ కౌసల్యదేవి ఆదేశానుసారం జిల్లాలోని అన్ని మండలాల్లో గల గ్రామ, మండల సమైక్యల 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రికార్డులను సెర్ప్ అధికారులతో ఆడిట్ చేయించడం జరుగుతుందని తెలిపారు. ఆడిట్ అధికారులు గుర్తించిన లోపాలు, దిద్దుబాట్లకు శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ ఆడిట్ కార్యక్రమంలో ఓరుగల్లు సమైక్య, వర్ధన్నపేట ఎమ్మెస్ అధ్యక్షురాలు ఎడ్ల అరుణ, వర్ధన్నపేట, పర్వతగిరి, సంగెం ఏపీఎంలు వీర్ల వేణు, కృష్ణమూర్తి, సీసీలు రమేష్, వివిధ మండలాల మండల సమైక్య సహాయకులు, వివోల అధ్యక్ష, కార్యదర్శులు, వివోఏలు కత్తి స్రవంతి, హైమ, యాకలక్ష్మి, స్వప్న, ఆకుల స్రవంతి, మండల సమైక్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రవీందర్ కుటుంబానికి పరామర్శ

### ఆర్థిక సహాయం అందజేసిన సహచర ఉద్యోగులు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:



వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం మేడపల్లికి చెందిన సెర్ప్ సిసి ఈలసాగరపు రవీందర్ ఇటీవల మృతి చెందాడు. కాగా ఆదివారం రవి కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదిన కర్మలకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని సహచర ఉద్యోగులందరూ పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. జిల్లా ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సేకరించిన రూ.43000 వేల ఆర్థిక సహాయాన్ని రవి కూతురులకు అందజేశారు. ఈ పరామర్శలో జిల్లా ఉద్యోగుల సంఘాల ప్రతినిధులు గడ్డి అశోక్, సురేష్, లవ కుమార్, గోలి కొమురయ్య, ఉమ్మడి జిల్లా డిపిఎం చంద్రశేఖర్, ఏపీఎంలు కిరణ్, ధర్మేందర్, వేణుగోపాల్, ప్రేమ్రాజ్, రవీందర్, సీసీలు పద్మ, శ్రీలత, శోభ, శారద, సురేష్, రాజయ్య, కృష్ణమూర్తి, కట్టయ్య, కాంతయ్య, వెంకట్, వనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## చేయని నేరానికి 11 ఏళ్ల జైలు శిక్ష

చేయని నేరానికి జైలుకు వెళ్ళి ఏకంగా 11 ఏళ్లు శిక్ష అనుభవించిన వ్యక్తిని కోర్టు నిర్దోషి అని తేల్చడంతో ఎట్టకేలకు విడుదలయ్యాడు. 2013లో తల్లిని చెట్టుకు ఉరి వేసి చంపాడన్న ఆరోపణపై మెదక్ జిల్లా దుబ్బాక మండలం పెదగుండవల్లికి చెందిన పెద్దగుండెల్లి పోచయ్యను పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడు నేరాన్ని అంగీకరించాడని దర్యాప్తు ముగించి, జిల్లా కోర్టులో హాజరు పరచగా 2015లో యావజ్జీవ శిక్ష విధించింది. ఈ తీర్పును సవాలు చేస్తూ పోచయ్య హైకోర్టుకు వెళ్ళగా ఇటీవల విచారణలో 'కింది కోర్టు వైద్యుడు, దర్యాప్తు అధికారుల సాక్ష్యాలను ఆధారం చేసుకొని శిక్ష విధించిందని కాని ఈ కేసులో వైద్యుడు ఆ వృద్ధురాలిది హత్యనో ఆత్మహత్యనో స్పష్టంగా చెప్పలేదని.. అలాగే దర్యాప్తు అధికారి తప్ప ప్రత్యక్ష సాక్షులు కూడ ఎవరూ లేకపోవడంతో నేర నిరూపణకు సరైన ఆధారాలు లేవంటూ' హైకోర్టు కింది కోర్టు ఇచ్చిన తీర్పును రద్దు చేస్తూ పోచయ్యను వెంటనే విడుదల చేయాలంటూ ఆదేశాలు జారీ చేసింది.



## చేపల వేటపై నిషేధం 15 వరకు పొడిగింపు

### గుజరాత్ ప్రభుత్వం నిర్ణయం

### వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్

**అహ్మదాబాద్ :** అరేబియా సముద్రంలో చేపల వేటపై నిషేధాన్ని 15 రోజుల పాటు అంటే ఈ నెల 15 వరకు పొడిగించాలని గుజరాత్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ చర్య 'అన్యాయం, నిర్లక్షంతో కూడుకున్నది' అని కాంగ్రెస్ విమర్శించింది. ఇది మత్స్యకారులకు ఆర్థిక నష్టాలు కలుగజేస్తుందని కాంగ్రెస్ వ్యాఖ్యానించింది. చేప పిల్లల పెరుగుదలకు మరింత వ్యవధి ఇవ్వాలన్న మత్స్యకారుల సంఘం వినతిని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు గుజరాత్ ఫిషరీస్ శాఖ సీనియర్ అధికారి ఒకరు తెలియజేశారు. ప్రభుత్వం ఈ నిర్ణయానికి రావడానికి ముందు శాస్త్రీయ డేటాను, వాతావరణ పరిస్థితులను కూడా పరిగణనలోకి తీసుకున్నదని ఆయన తెలిపారు. పశ్చిమ తీరంలోని ఇతర రాష్ట్రాలు కూడా ఈ మార్పును అనుసరించవచ్చునని ఆయన సూచించారు. 2021 నుంచి గుజరాత్లో చేపల వేటపై వార్షిక నిషేధం జూన్ 1 నుంచి జూలై 31 వరకు అమలులో ఉంటున్నది.

# కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

### ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేసి చూపెట్టుతాం

### రుణమాఫీతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుబంధు ప్రభుత్వం గా మారింది.

### హీరే కార్ శ్రీనివాస్

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు.

టైమ్స్ఆఫ్ వార్త - యాదాద్రి



రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వినూత్న సలహాలు ప్రజా పాలన కొనసాగిస్తున్నారని, ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేసి చూపెడుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు, భువనగిరి పార్లమెంట్ సభ్యులు సామల కిరణ్ కుమార్ రెడ్డి రాష్ట్ర అభిమాన సంఘం అధ్యక్షులు, హీరేకర్ శ్రీనివాస్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఆదివారం ఆయన కాంగ్రెస్ నాయకులు సేవా దళ్ కాంగ్రెస్ నాయకులు మధ్య జన్మ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేసి చూపెడుతుందని ఆయన వివరించారు. ముఖ్యంగా నిరుద్యోగులైన యువతకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో ఏ ప్రభుత్వం ప్రకటించని జాబ్ క్యాలెండర్ను ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. అంతేగాక ప్రజాసేవ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది తప్ప నీళ్లు, నిధులు, నియామ కాలు నినాదంతో అధికారం కొచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు మోసం చేయడంతోనే రాష్ట్ర ప్రజలు వారికి బుద్ధి చెప్పడం జరిగిందని హెరికా శ్రీనివాస్ ఉచితంగా విమర్శించారు. అంతేగాక మహిళల సౌలభ్యం కోసం ఉచితబస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, ప్రతి గ్యాస్ సిలీండర్ పై రూ.500ల సబ్సిడీ ఇచ్చి వాళ్ళ అభిమానాన్ని చేరుకుంటుంన్న ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని ఆయన అన్నారు. అంతేగాక భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఇటీవల పార్లమెంట్లో భువనగిరి పార్లమెంట్ పరిధిలో ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తెచ్చి నిధుల మంజూరు కోసం కృషి చేస్తున్న మహా నాయకుడు అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతశెట్టి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్ర్ జాంగిర్, రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి పిట్టల బాలరాజ్, రాష్ట్ర సేవాదళ్ నాయకులు మహమ్మద్ వాజిద్,



జిల్లా అధ్యక్షులు శ్యామల రవి, రాష్ట్ర మైనార్టీ నాయకులు మహమ్మద్ అఖ్ తర్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు హిరేకార్ నాగరాజ్, మల్లికార్జున్ రెడ్డి పి యాదగిరి, సైదులు, ఉపేందర్, బోయిని బాలయ్య తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయనకు శాలువలుగప్పి పూలమాలలతో సన్మానించారు.

## సెల్ఫీ తెచ్చిన తంటా..లోయలోకి జారిపడిన యువతి

మహారాష్ట్ర లోని పర్యాటక ప్రదేశం బోరాన్ ఘాట్లో ఓ యువతి సెల్ఫీ తీసుకుంటూ వంద అడుగుల లోయలోకి జారి పడింది. స్థానికుల సహాయంతో హొంగార్డు లోయలోకి దిగి ఆమెను కాపాడారు. ఆమెను సతారా లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉందని అధికారులు వెల్లడించారు. పుణెకు చెందిన ఓ పర్యాటక బృందం బోరాన్ఘాట్ వద్దకు శనివారం వచ్చింది. బృందం లోని నస్రీన్ ఖురేషీ అనే యువతి అక్కడ సెల్ఫీ తీసుకుంటూ వంద అడుగుల లోతైన లోయలో జారి పడిపోయింది. భారీ వర్షాలకు మట్టి జారుడుగా ఉండటంతో ఇలాంటి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ జితేంద్ర దూడి పేర్కొన్నారు. జిల్లా లోని పర్యాటక ప్రాంతాలను శనివారం నుంచి సోమవారం వరకు మూసివేయాలని ఆదేశించారు. పర్యాటక ప్రాంతాల సందర్శనకు వచ్చిన యువత ప్రమాదకర ప్రదేశాల వద్ద జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066